

జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్ని ప్రాంతాల్లోనూ యువకులు భక్తిశ్రద్ధలతో విగ్రహాలను ప్రతిష్ఠించారు. విభిన్న రూపాల్లో ఉన్న ప్రతిమలు అలరిస్తున్నాయి. తాండూరు పట్టణంలోని భవానీనగర్‌లో లక్ష్మీ, సరస్వతిలతో విఘ్న నాయకుడు స్థానికులను ఆశీర్వదిస్తున్నాడు....

ఈనాడు వికారాబాద్

ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో మంచి వక్తగా మారండి!.. ప్రత్యేక శిక్షణ 16

మురిపించలేదు.. జడిపించలేదు!

జిల్లాలో మోస్తరు వర్షపాతం నమోదు



వర్షాలకు దౌల్తాబాద్‌లో కళకళలాడుతున్న కందిపంట

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: వికారాబాద్ జిల్లా సరిహద్దునే ఉన్న హైదరాబాద్ మహానగరంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి వరకు వర్షం కురుస్తూనే ఉంది. రహదారులన్నీ వాగులు, నదులను తలపించేలా వరద పారింది. గ్రేటర్ పరిధిలోని జనమంతా జడుసుకుంటున్నారు. పక్కనే ఉన్న సంగారెడ్డి జిల్లాలోనూ చెప్పుకోదగిన స్థాయిలో వానలు కురిశాయి. అక్కడ వాగులు పారుతుండటంతో చెరువుల్లోకి నీరు చేరుతోంది. రైతులు, ప్రజలు మురుస్తున్నారు. వికారాబాద్ జిల్లాను మాత్రం వరుణుడు కరుణించడంలేదు. తెలిపాటి నుంచి మోస్తరు వర్షాలు ..మిగతా 7లో

న్యూస్‌టుడే ప్రత్యేక కథనం

శిరస్త్రాణం లేకుంటే.. ఇంధనం లేదంతే!

న్యూస్‌టుడే, వికారాబాద్

వాహన ప్రమాదాలను సమర్థంగా నివారించే దిశగా జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పోలీసులు సమాయత్తం అవుతున్నారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్న వారిలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ఉంటున్నారని, శిరస్త్రాణం(హెల్మెట్) ధరించకపోవడంతోనే ఇలా జరుగుతోందని నిర్ధారణకు వచ్చిన పోలీసులు కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే త్వరలో 'నో హెల్మెట్... నో పెట్రోల్' అనే కార్యక్రమానికి రూపకల్పన చేయనున్నారు. శిరస్త్రాణం ధరించకుండా పెట్రోలు బంకుల్లోకి వెళ్లిన ద్విచక్ర వాహనాల చోదకులకు ఇకపై పెట్రోలును నిరాకరిస్తారు. ఈ విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు పెట్రోలు బంకుల యజమానులతో త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్పీ అన్నపూర్ణ తెలిపారు. శిరస్త్రాణం ధరించకుండా రోడ్లపై వాహనాలను నడిపే వారికి రూ.1100 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అప్పటికీ వారిలో మార్పు రాకుంటే ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన చట్టం కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు శిరస్త్రాణం ధరించాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పర్చడానికి కృషి చేసినట్లు గుర్తుచేశారు. జిల్లా యువకులు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడకూడదన్న తాపత్రయంలో భాగంగానే తాము కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించామన్నారు. సమాజహితాన్ని కోరి పోలీసులు చేస్తున్న ప్రయత్నాలకు అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.



శిరస్త్రాణంపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

12 పాయింట్లు దాటితే చోదక అనుమతి రద్దు


రహదారి ప్రమాదాల నియంత్రణ కోసం భారత అత్యున్నత న్యాయస్థానం చేసిన మార్గదర్శకాలను అనుసరించి మోటారు వాహనాల చట్టం నిబంధనల అమలుకు సైతం జిల్లా పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి రవాణాశాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. నిబంధనల్లోని 'పాయింట్ల' విధానంపై ముందుగా వాహనదారుల్లో పలుమార్లు అవగాహన కల్పించి... అనంతరం కొరడా ఝుళిపించే దిశగా కసరత్తు చేస్తున్నారు.

17 రకాల ఉల్లంఘనలపై కొరడా

కారు చోదకుడు సీటు బెల్టు, ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకుంటే ..మిగతా 7లో

సేంద్రియ సేద్యం.. లాభదాయకం

- తాండూరులో కంది బోర్డు ఏర్పాటుకు కృషి
- కార్మికులు నమోదైతే రూ.100 కోట్లతో ఈఎస్ఐ ఆస్పత్రి
- కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ



సేంద్రియ సేద్యం చేస్తున్న రైతు దంపతులను సన్మానిస్తున్న బండారు దత్తాత్రేయ, మహేందర్‌రెడ్డి, కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, గంగరాజు

తాండూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం రైతులకు లాభదాయకమని, ఈ విధానాన్ని తెలంగాణ రాష్ట్రమంతటా విస్తరించేందుకు కృషి చేస్తామంటూ కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. శనివారం తాండూరు మండలం జిన్‌గుర్తిలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ పరిశోధన, శిక్షణ కేంద్రానికి శిలాఫలకాన్ని మంత్రి మహేందర్‌రెడ్డి ఎంపీలు కవిత, విశ్వేశ్వర్‌రెడ్డి, గంగాధర్, హరియాణా ఎంపీ భరద్వాజ్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో దత్తాత్రేయ మాట్లాడుతూ... ప్రభుత్వం రూ.వేలాది కోట్లను ఖర్చు చేస్తున్నా అర్హులైన రైతులకు చేరడం లేదన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ సేద్యంపై అవగాహన కల్పిస్తే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు దాతలు, ఎన్‌జీఓలు, రాజకీయ నాయకులు ఎంతచేసినా ఉపయోగం లేదని, రైతుల భాగస్వామ్యం ఉంటేనే విజయం లభిస్తుందన్నారు. దేశానికి వెన్నముకలాంటి రైతులు దిగుబడులు రాక, గిట్టుబాటు అందక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీన్ని నివారించేందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఫసల్ భీమా పథకాన్ని ప్రారంభించినట్లు గుర్తుచేశారు. సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు పరంపరాగత్ కృషి వికాస్ యోజన అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్‌లో గిరిజనులకు సేవచేసిన ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఇప్పుడు సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తాండూరులో ఏర్పాటు చేస్తున్న శిక్షణ కేంద్రంలో పదో తరగతి పాసైన యువతకు శిక్షణ ఇచ్చి ..మిగతా 7లో



ఎంపీ కవితకు 'సేంద్రీయ కేంద్రం' గురించి వివరిస్తున్న ఆర్ఎస్ఎస్ జాతీయ సహ కార్యదర్శి భాగయ్య, ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

తాండూరు-సంగారెడ్డి మార్గంలో స్తంభించిన రవాణా

- ☛ అన్నాసాగర్ వద్ద కూరుకుపోయిన లారీలు
- ☛ రెండు రోజుల అనంతరం రాకపోకల పునరుద్ధరణ



అన్నాసాగర్ వద్ద దిగబడిన లారీలు

పెద్దేముల్, న్యూస్‌టుడే: తాండూరు నుంచి సంగారెడ్డి వెళ్లే రోడ్డు మార్గంలో రవాణా వ్యవస్థ స్తంభించింది. రెండు రోజులుగా జాతీయ రహదారి 9తో అనుసంధానం తెగిపోయింది. తాండూరు నుంచి ఎగుమతి అయ్యే సిమెంటు, నాపరాయి, సుద్ద, ఎర్రమట్టి లోడ్ లారీలు అన్నాసాగర్ కోట్‌పల్లి మధ్య బురదలో కూరుకుపోయింది. దీంతో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. హైదరాబాద్, ముంబయి, పుణె, నిజామాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు గంటల తరబడి ఆగిపోయాయి. శనివారం ఉదయం 11 ప్రాంతంలో బురదలో కురుకుపోయిన వాహనాలను పక్కకు తొలగించడంతో రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి.

పనులు ఆలస్యం కావడం వల్లే..

తాండూరు నుంచి మొరంగపల్లి వరకు గల సింగిల్ రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చేందుకు ప్రభుత్వం రూ.48 కోట్లు మంజూరు చేసింది. మూడు ప్యాకేజీలుగా పనులు విభజించి గుత్తేదారులకు అప్పగించారు. మొదటి ప్యాకేజీలో తాండూరు నుంచి పెద్దేముల్ వరకు రూ.12 కోట్లతో తారు పనులు పూర్తి చేశారు. రెండో ప్యాకేజీలో పెద్దేముల్ నుంచి కోట్‌పల్లి వరకు రూ.16 కోట్లతో పనులు గత వేసవిలో మొదలు పెట్టారు. పెద్దేముల్ నుంచి ఓగులాపూర్ గేటు వరకు ఒక గుత్తేదారు పనులు పూర్తి చేశారు. ఇక అక్కడి నుంచి కోట్‌పల్లి వరకు మరో గుత్తేదారు పనులు చేస్తున్నారు. నాగసమందర్ గేటు నుంచి మొరం, కంకర పనులు పూర్తి చేశారు. మైసమ్మ గుడి నుంచి అన్నాసాగర్ వరకు మట్టి పనులు కొనసాగుతున్నాయి. పనులు అలస్యం కావడంతో చిరు జల్లులకు రోడ్డంతా బురదగా తయారు అవుతోంది. మట్టి పోసి రోలింగ్ సరిగ్గా చేయకపోవడం వల్ల వాహనాలు దిగబడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.

ఇబ్బందులు ఇలా..

గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి మట్టి మొత్తం బురదగా మారి లారీలు దిగబడ్డాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పక్క నుంచి వెల్దామని ప్రయత్నించి వారు సైతం అక్కడే ఇరుక్కుపోయారు. రోడ్డంతా దాదాపు మూసుకుపోయింది. నాలుగు కిలోమీటర్ల దూరం రోడ్డు మట్టితో ఉండటం వల్ల వాహనదారులు అనేక అవస్థలు పడాల్సి వచ్చింది. మరోవైపు కోట్‌పల్లి నుంచి మొరంగపల్లి వరకు గల రోడ్డును రూ.20 కోట్లతో రెండు వరుసలుగా పూర్తి చేశారు. మధ్యలో నాలుగు కిలోమీటర్ల బాగా లేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నిత్యం వేలాది లారీలు ఈ మార్గంలో వెళ్తుంటాయి. మట్టి పనులు సాగుతుండటంతో నిత్యం రాకపోకలు ఆగిపోతున్నాయి. తోడు ద్విచక్ర, కార్లు, ఆటోలు వంటి వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు వాహనాలు మధ్యలో చిక్కుకోవడంతో కాలినడకన ఇళ్లకు చేరుకున్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇరుక్కున్న వాహనాలను తొలగించడంతో రాకపోకలు సాగాయి. చిన్న పాటి చినుకులు కురిసినా మళ్లీ నిలిచిపోయో అవకాశం ఉందని వాహనదారులు పేర్కొంటున్నారు.



బురదగా మారిన రోడ్డు



ప్రయాణికుల అవస్థలు

నెయ్యిని కల్తీ చేస్తున్న ఒకరిపై కేసు



స్వాధీనం చేసుకున్న డబ్బాలు

పరిగి: లాడ్జిని స్థావరంగా చేసుకుని నెయ్యిని కల్తీ చేస్తున్న ఒకరిపై పరిగి పోలీసులు శనివారం రాత్రి కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై క్రిష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని అమర్‌నాథ్ లాడ్జిలో విక్రయానికి సిద్ధంగా ఉంచిన నెయ్యిలో నూనె కలుపుతూ కల్తీ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు లాడ్జిపై దాడిచేసినట్లు తెలిపారు. దీంతో నాలుగు డబ్బాలు స్వాధీనం చేసుకుని ముడావత్ శంకర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

'పాలమూరు' పూర్తికి సీఎం చొరవ చూపాలి

తాండూరుగ్రామీణ: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తొందరగా పూర్తిచేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ చూపాలని కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ కోరారు. శనివారం వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జినగుర్తిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీశైలం నుంచి 90 టీఎంసీల నీరు వరద కాల్వల ద్వారా తెచ్చేందుకు 2005లో ఎత్తిపోతల పథకానికి శిలాఫలకం ఆవిష్కరించగా ఇప్పటి వరకు పనులు పూర్తికాలేదన్నారు. అప్పట్లో రూ.35,250 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయగా రీడిజైనింగ్‌తో రూ.12వేల కోట్లు అదనపు భారం పడిందన్నారు. ఎంత ఆలస్యం చేస్తే అంతభారం పడుతుందన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించాలన్నారు. రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతులు వర్షాభావంతో ఆందోళనలో ఉన్నారని, ప్రతిపక్షాల సలహాలు, సూచనలు తీసుకొని ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులందరిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. రాష్ట్రంలో 28 లక్షల మంది అంగన్‌వాడీ సిబ్బందికి ఈపీఎఫ్ వర్తిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో భాజపా, తెరాస పొత్తుపై మాట్లాడుతూ.. భాజపా వేరు, తెరాస వేరన్నారు. తెలంగాణపై భాజపా ప్రత్యేకంగా దృష్టిసారించిందని వివరించారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి 2019ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. ఆయన వెంట భాజపా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద్‌రావు, బద్దంబాల్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ నాయకులు నాగారం నర్సింహులు పాల్గొన్నారు.

హోమియో వైద్యంపై అవగాహన పెరగాలి

పంజాగుట్ట, న్యూస్‌టుడే: హోమియోపతిక్ వైద్య విధానంపై ప్రజల్లో అవగాహన పెరగాలని, భవిష్యత్తు హోమియోపతిదే అని దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డా.వేణుగోపాలచారి అన్నారు. శనివారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ హోమియోపతిక్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఏదైనా ఒక చోట హోమియోపతి వైద్య కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మై హోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య కళాశాలలు పెరగాల్సి ఉందన్నారు. హోమియోపతి పితామహులు హ్యానీమన్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ హోమియోపతి వైద్య నిపుణులు డా.పావులూరి కృష్ణచౌదరి మాట్లాడుతూ.. హోమియోపతిలో ఇతర ప్రభావాలేవీ ఉత్పన్నం కావని ఈ వైద్యానికి ఎలాంటి భయం అవసరం లేదన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



మృతుడు ఆశప్ప

కొడంగల్ పట్టణం: విద్యుదాఘాతంతో రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని రావుల్‌పల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. దౌల్తాబాద్ ఎస్సై చంద్రశేఖర్ కథనం మేరకు రావుల్‌పల్లి గ్రామానికి చెందిన గుంతకండ్ల ఆశప్ప (65) తన పొలంలో వరినాటును వేసేందుకు నారును సిద్ధం చేసుకున్నారు. శుక్రవారం పొలానికి వెళ్లి కరిగెట చేయాడానికి నీళ్లు అవసరం కావడంతో తనపొలంలో ఉన్న మోటర్ ఆన్ చేద్దామని స్విచ్ ఆన్ చేసే సమయంలో షాక్ తగలడంతో ఆశప్ప కిందపడిపోయారు. ఇది చూసిన స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో చికిత్సకోసం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు, కానీ ఆశప్ప అప్పటికే చనిపోయారాని వైద్యులు తెలిపారు. ఆశప్ప భార్య గుంతకండ్ల నర్సమ్మ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

రంగుమారిన కల్లు... ఆసుపత్రిలో బాధితులు!



కల్లు సంచులతో బాధితులు

కొడంగల్, న్యూస్‌టుడే: కల్తీకల్లు మహమ్మారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా ఇంకా కల్తీకల్లు అగడాలు అదుపు కావడంలేదు. ప్రస్తుతం బొంరాస్‌పేట మండలం ఎన్కేపల్లి గ్రామంలో శుక్రవారం కల్తీకల్లు బయటపడింది. కూలీ పనులు చేసుకొనే కొందరు కూలీలు రోజు మాదిరిగానే అంతా కలసి కల్లు తీసుకొని శుక్రవారం రాత్రి తాగారు. ఇందులో కొందరు రెండు కల్లు సంచులు తీసుకోవడంతో ఒకేరోజు తాగలేక ఒక ప్యాకెట్ కల్లును శనివారం ఉదయం తాగాలని దాచుకున్నారు. కానీ ఉదయం లేని చూసేసరికి కల్లురంగురూపు మారింది. దీంతో గ్రామస్థులు అందరూ ఆందోళనకు దిగారు. కల్తీకల్లు తయారు చేయడం వల్లే కల్లు రంగు మారిందని కూలీలు అంటున్నారు.

బయటపడింది ఇలా..

ఎన్కేపల్లి గ్రామానికి చెందిన దాదాపు 20 మంది కూలీలు శుక్రవారం పనులు చేసి దాదాపు అందరూ కలసి కల్లుతాగారు. ఇందులో కొందరికి కల్లు తాగిన కొంతసేపటికి వాంతులు విరేచనాలు, మల విసర్జన జరుగడంతో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి చికిత్స చేయించారు. ఏదో ఆహారం పొరపాటు జరిగి ఉండవచ్చని భావించిన కూలీలకు శనివారం ఉదయం చూసేసరికి కల్లు సంచిలోని కల్లు రంగుమారి కనిపించింది. దీంతో ఎన్కేపల్లి గ్రామానికి చెందిన కూలీలు అంతాకలసి ధర్నా చేసేందుకు కొడంగల్ అంబేడ్కర్ కూడలికి చేరుకొన్నారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉన్న వినాయకుడికి బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు చూసి ధర్నాకు దిగుతున్న కూలీలను అడ్డుకొన్నారు.



రంగు మారిన కల్లు సంచులు

పోలీస్ స్టేషన్ వద్ద నిరసన..

కూలీ పనులు చేసుకొనే కూలీలు ఆటో తీసుకొని కొడంగల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. రంగు మారినకల్లు ప్యాకెట్లను పోలీస్ స్టేషన్ మెట్లపై పెట్టడంతో పోలీసులు బొంరాస్‌పేట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలని సూచించారు. కూలీలు అంతాకలసి బొంరాస్‌పేటకు వెళ్లారు.

మందు కలపడంతోనే..

గతంలో కల్లుతయారీకి వాడే ఆల్ప్రోజోలం, డైజోఫాం వంటి మందులు వాడకం తేదీ ముగిసిన తరువాత వాడితే ఇదే విధంగా నల్లగా తయారయ్యేదని గతంలో కల్లుతయారు చేసిన వారు అంటున్నారు. పాత మందు వాడకంతోనే ఇలాజరిగి ఉండవచ్చని తెలిపారు.

ఆసుపత్రి పాలయ్యా..: చంద్రప్ప, ఎన్కేపల్లి.

ఎప్పటి మాదిరిగానే శుక్రవారం రాత్రికల్లు తాగడంతో కడపులో తిప్పినట్లు అయ్యింది. వాంతులు, విరేచనాలు కావడంతో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొనివచ్చి చికిత్స నిర్వహించారు.

అనారోగ్యం కొని తెచ్చుకున్నాం

–గొటికే బుగ్గప్ప. ఎన్కేపల్లి

కూలీపనులు చేసిన తరువాత రెండు కల్లు ప్యాకెట్లు తీసుకొని అందులో ఒక ప్యాకెట్ తాగాను. కొంతసేపటికి విరేచనాలు మొదలయ్యాయి. వెంటనే ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకొన్నాను. నాతో పాటు కల్లుతాగిన మరో 5మంది కూడా ఆసుపత్రి పాలయ్యాం. అనారోగ్యాన్ని కొనితెచ్చుకున్నాం. మిగిలిన మరో కల్లు ప్యాకెట్ శనివారం ఉదయం పూర్తిగా నల్లగా మారి కనిపించింది.

చినుకు పడితే చిత్తడే..!



కోట్‌పల్లి నుంచి తాండూర్ వెళ్లే రోడ్డు

☛ వర్షాలకు అధ్వానంగా మారుతున్న రహదారులు

☛ ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: చిన్న పాటి వర్షానికి జిల్లాలో ప్రధాన రహదారులు సైతం బురదమయంగా మారుతున్నాయి. దీంతో భారీవాహనాల చోదకులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వికారాబాద్ నుంచి సదాశివపేట, మోమిన్‌పేట, మర్పల్లి వెళ్లే రోడ్లు బురదమయంగా మారి వాహనదారులు అవస్థలు పడ్డారు. రోడ్డు దిగితే వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. పట్టణంలోని కొత్తగంజ్ వెళ్లే మార్గంలో నీరు నిలువడంతో పాదచారులు సైతం ఇబ్బందులు పడ్డారు.

కోట్‌పల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలో ప్రధాన రహదారులన్నీ చిత్తడిగా మారాయి. రహదారుల మరమ్మతుల కోసం గుత్తేదారులు మట్టి వేసి వదిలివేయడంతో చిన్న పాటి వర్షానికే బురదమయంగా దర్శనమిస్తున్నాయి. కోట్‌పల్లి నుంచి తాండూర్, సుల్తాన్‌పూర్ నుంచి బంట్వారం వెళ్లే రహదారులపై గుంతల్లో వర్షంపు నీరు నిలిచింది. దీంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కింద పడుతున్నారు. కోట్‌పల్లి - తాండూరు రోడ్డు పనులు చేసే గుత్తేదారు మూడు నెలల క్రితం మట్టి వేసి వదిలేశారు. దీంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు.

దౌల్తాబాద్: మండలంలోని పలుగ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లు చినుకుపడితే చిత్తడి చిత్తడిగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇండాపూర్ నుంచి యాంకి వరకు నందారం నుంచి సంగాయపల్లి వరకు మట్టి రోడ్లపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచి కరిగెటను తలపిస్తున్నాయి. బిచ్చాల్ గేట్ నుంచి బిచ్చాల్, అంతారం గ్రామాల్లో నల్లరేగడి నేలలు కావడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రహదారులకు తాత్కాలిక మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



మోమిన్‌పేటకు రోడ్డు గుంతలమయం



ఇందాపూర్ నుంచి యాంకి వచ్చే రోడ్డు దుస్థితి



పట్టణంలో రోడ్డుపై నిలిచిన నీళ్లు



మమ్‌దాన్‌పల్లి గ్రామ సమీపంలో రోడ్డు దుస్థితి


వర్షంతో పంటలకు ఊపిరి..

దౌల్తాబాద్, దోమ, న్యూస్‌టుడే: దోమ మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో మెట్ట పంటలకు మేలు కలిగింది. మొక్కజొన్న పొట్ట పోసుకుని గింజలు గట్టి పడే సమయంలో పక్షం రోజులకు పైగా వరుణుడు ముఖం చాటేశాడు. దీంతో 15 శాతం దిగుబడిపై ప్రభావం పడిందని రైతులు పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో శుక్రవారం రాత్రి వర్షం పడింది. ఈ వర్షం అప్పుడే పడి ఉంటే మంచి దిగుబడితో చేసిన శ్రమ, పెట్టిన పెట్టుబడి వచ్చేదని కొందరు రైతులు తెలిపారు. ఇవే కాక పత్తి, కంది, వేరుసెనగ, నువ్వులు, జొన్నలు, రాగుల పంటలకు సైతం తడి అంది జీవం పోసుకున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో గత 20 రోజులుగా వర్షాలు లేక పంటలు ఎండు ముఖం పట్టాయి. దీంతో రైతులు సాగు కోసం పెట్టిన పెట్టుబడులు పైబడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధార పంటలుగా సాగు చేసిన పత్తి, కంది, జొన్న, రాగులు ప్రస్తుతం మధ్యస్థ దశలో ఉండడంతో పెసర, మినుము, పత్తి పూత రాలిపోయి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. అయితే శుక్రవారం రాత్రి వర్షం పడడంతో రైతులు ఊపరి పీల్చుకున్నారు. ఈ వర్షం వల్ల పంటలకు ఎంతో మేలు చేకూరిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



జీవం పోసుకున్న మొక్కజొన్న



కళకళలాడుతున్న పత్తి

దోమల నివారణకు మత్స్య మందు..!

☛ మురుగు కుంటలు, కాల్వలో గంబూషియా రకం పెంపకం

☛ జిల్లాలో 2వేల చేపలను వదిలిన మలేరియా నివారణ అధికారులు

న్యూస్‌టుడే, బషీరాబాద్

దోమ కాటు వల్ల విషజ్వరాలు, రోగాలు వస్తున్నందున్న దోమల నివారణకు వైద్య శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. దోమల నివారణకు మురుగు కుంటలు, పాడుబడిన బోరుబావుల్లో 'గంబూషియా' రకం చేపలను వదిలి దోమ గుడ్డు, లార్వాలను నివారించేందుకు ప్రయత్నిస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే జిల్లాలో జ్వరాల కేసులు సంఖ్య పెరుగుతుంది. దోమ కాటు వల్ల డెంగీ, చికెన్ గన్యా, మలేరియా వంటి జ్వరాలు వ్యాపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో దోమల నివారణకు అధికారులు నడుం బిగించారు.





పాడు బావిలో గంబూషియా చేపలను వదులుతున్న మలేరియా నివారణ అధికారి గంగప్ప, వైద్య సిబ్బంది

ఎంపిక చేసిన ప్రాంతాల్లో..

జిల్లాలో దోమ కాలు వల్ల వచ్చే విషజ్వరాల కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసుకొని గంబూషియా చేపలను వదిలారు. ఇందు కోసం జిల్లాకు 2వేల చేపపిల్లలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. వీటిని రాజేంద్రనగర్ ల్యాబ్ నుంచి తీసుకొచ్చి మురుగు కుంటల్లో వదిలినట్లు వైద్యశాఖ అధికారులు వివరిస్తున్నారు. జిల్లాలోని మర్పల్లి మండలం పట్లూరు, కొత్లాపూరు, సిరిపురం, పరిగి మండలం కుల్కచర్ల, పరిగి పట్టణంలోని శాంతినగర్ కాలనీ, తాండూరు పట్టణంలోని గొల్లచెరువు, తాండూరు మండలం మల్కాపూర్ గ్రామాల్లోని మురుగునీటి కుంటలు, పాడుబడిన బావుల్లో, దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉన్న మురుగు ప్రాంతాల్లో వదిలారు. వీటితో పాటు 'నూనె' బంతులు, నీటిలో కలిపే కిమిఫాస్ వంటి మందులను పిచికారి చేసి దోమలను నివారిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు.

ఆగనున్న దోమల వృద్ధి

ప్రతి రోజు ఒక గంబూషియా చేప 360 దోమ గుడ్లు, లార్వాలను తింటుంది. ఈ చేప తన జీవితకాలంలో 1,200 గుడ్లు పెడుతుంది. కుంటలోనే గుడ్లన్నీ చేపలు అవుతాయి. దోమల గుడ్లు, లార్వాలు చేపలకు ఆహారం కావడంతో కొత్తగా దోమలు వృద్ధి చెందవు, గంబూషియాలు అన్ని వాతావారణ పరిస్థితులను తట్టుకుంటాయి. ఈ చేపలు చాలా చిన్నవిగా ఉంటాయి. గరిష్ఠంగా మూడు అంగుళాలకు మించి పెరగవు. పర్యావరణ పరంగా గంబూషియా చేపలు ఎంతో మేలు చేస్తాయి.

శాశ్వత దోమల నివారణకు చర్యలు

– వై.గంగప్ప, మలేరియా నివారణ జిల్లా అధికారి

దోమల వ్యాప్తిని గుడ్డు, లార్వా దశ నుంచే నాశనం చేయాలనే ఉద్దేశంతో వివిధ రకాల చర్యలు చేపడుతున్నాం. ఇందులో భాగంగా జిల్లాలో 2వేల గంబూషియా చేపలను మురుగు కుంటలు, పాడుబడిన బావుల్లో వదిలాం. ఈ చేపలు ఉన్న ప్రాంతంలో 50శాతానికి పైగా దోమల వ్యాప్తి తగ్గింది. వీటితో పాటు నూనె బంతులు, కిమిఫాస్ మందు పిచికారీ చేస్తున్నారు. ఏడాది నుంచి జిల్లాలో మలేరియా కేసులు 20 కంటే తక్కువగా ఉన్నాయి.



మురుగు కుంటలో చేపలను వదులుతున్న సిబ్బంది

పరిగి

కేంద్ర మంత్రి దత్తన్నకు సన్మానం



మంత్రి దత్తాత్రేయను సన్మానిస్తున్న భాజపా నాయకులు

పూడూరు: పూడూరు మండలానికి చెందిన భాజపా నాయకులు కేంద్ర మంత్రి దత్తాత్రేయను శనివారం సన్మానించారు. తాండూరు పట్టణంలో జరిగే సమావేశానికి వెళ్తున్న మంత్రిని వికారాబాద్‌లో కలిసి పూలమాలలు, శాలువాలు వేసి సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు శేరి నర్సింగ్‌రావు, జిల్లా కార్యదర్శి మల్లేశం పార్టీ స్థానిక నాయకులు నరేందర్‌రెడ్డి, శేఖర్, జంగయ్య, సురేశ్, పాండుగౌడ్ ఉన్నారు.

రెండు పూటలా తాగునీటి సరఫరాకు కృషి

కొడంగల్: పట్టణంలోని ప్రజలకు రెండు పూటలా తాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా పైపులైన్ పనులు చేయడం జరుగుతుందని సర్పంచ్ వెంకట్‌రెడ్డి తెలిపారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో తాగునీటి పైపులైన్‌కు పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ శాంతినగర్, గాంధీనగర్, ఆర్యనగర్ కాలనీల్లో తాగునీటి ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగించేందుకు ఈ పైపులైన్ పనులు చేయడం జరుగుతుందని అన్నారు.

రైతు ఆత్మహత్యలు నివారించండి

మద్దూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల కారణంగా రాష్ట్రంలో రైతులు కరవు బారినపడి ఆత్మహత్యల పాలవుతున్నారని, వెంటనే వాటిని ఆపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అంజిలయ్యగౌడ్, మండల కార్యదర్శి ఆశోక్‌లు వెల్లడించారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28, 29న నిర్వహించే రాష్ట్రస్థాయి సెమినార్ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు మద్దూరులో శనివారం గోడ చిత్రాన్ని విడుదల చేశారు.

గిరిజన తండాలు అభివృద్ధి చెందాలి



యువతకు చెక్కును అందజేస్తున్న రవీంద్రనాయక్

కుల్కచర్ల, న్యూస్‌టుడే: గిరిజన తండాలలో కనీస సౌకర్యాలను కల్పించేందుకు ఆయా గ్రామ పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని అఖిల భారత బంజార సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు రవీంద్రనాయక్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం అంతారం పరిధిలోని చెరువుముందలి తండాలో విద్యుత్ దీపాల కోసం రూ.10 వేలను తండాకు చెందిన యువకులకు మండల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన యువకులతో కలసి మాట్లాడారు. బంజారా సంఘం నాయకులు మేగ్య, చందర్, రవి, పింటు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కడుపు నొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

కిష్టాపూర్ (దోమ), న్యూస్‌టుడే: కడుపు నొప్పి బాధ భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టాపూర్ పల్గుతాండాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొంరాస్‌పేట మండలం గౌరారం తండాకు చెందిన సువాలీబాయి (22)ను దోమ మండలం కిష్టాపూర్‌కు పల్గుతండాకు చెందిన సేవ్యానాయక్‌తో రెండేళ్లక్రితం పెళ్లి జరిగింది. కొంత కాలంగా కడుపు నొప్పితో బాధ పడుతోంది. ఈనెల 24న మరోసారి కడుపు నొప్పి రావడంతో భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో ఉండగా చికిత్స చేయించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం

పరిగి, న్యూస్‌టుడే : పీఆర్‌టీయూ పరిగి మండల శాఖ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వై.వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ఇండోర్ స్టేడియంలో జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సంఘ సభ్యులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

టీకాలతో ఆరోగ్యానికి భద్రత



చౌడాపూర్‌లో టీకాలను వేస్తున్న వైద్యసిబ్బంది



విద్యార్థులకు టీకాలు వేస్తున్న సిబ్బంది



వీరాపూర్‌లో విద్యార్థులకు టీకాలను వేస్తున్న సిబ్బంది

కుల్కచర్ల: మండల పరిధిలో తట్టు, రుబెల్లా టీకా వేసే కార్యక్రమంలో కొనసాగుతోంది. శనివారం మక్తవెంకటాపూర్, వీరాపూర్, చౌడాపూర్, మందిపల్ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో టీకాలను వైద్య సిబ్బంది వేశారు. ప్రతి విద్యార్థి ఈ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని సీహెచ్ఓ భాను ప్రకాష్ సూచించారు. చౌడాపూర్‌లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో విపణి ఉపాధ్యక్షులు ఉమాపతిరెడ్డి మాట్లాడుతూ తట్టు, రుబెల్లా టీకాను వేయించడం వల్ల పిల్లల ఆరోగ్య భవిష్యత్తుకు భద్రతను కల్పించినట్లు అవుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు టీకాలను వేస్తున్నారని పేర్కొంటూ వారి సేవలను అభినందిచారు.

ఎన్కెపల్లి (పూడూరు): రోగాల నివారణకు ఇచ్చే టీకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సర్పంచి దయాకర్, ఎంపీటీసీ సభ్యులు సురేందర్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎన్కెపల్లిలో శనివారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీకాల వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగాలు సోకకుండా ముందస్తు నివారణ కోసం రుబెల్లా టీకా మందును పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారి బిజలీల్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు ప్రసాద్ ఏఎన్ఎం సుజాత సిబ్బంది ఉన్నారు.

కంచె ఏర్పాటు.. ఇక ఉండదు విద్యుత్ సమస్య



నియంత్రిక చుట్టూ నిర్మించిన కంచె

దోమ, న్యూస్‌టుడే: మండల కేంద్రం దోమలో ఇటీవల కంచె లేని నియంత్రికలతో మూగజీవులు మృత్యువాత పడుతున్నాయి. మేకలైతే సుమారు రూ.5, 10వేలు, గేదెలు, ఎద్దులైతే 40 నుంచి 50 వేల వరకు ఆర్థికంగా నష్టం జరుగుతుంది. దీంతో బాధితులు నష్టపోతున్నారు. అందులో జన సంచారం అధికంగా ఉండి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇది గమనించిన విద్యుత్ శాఖ ఏఈ సంతోష్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని నియంత్రికల చుట్టూ కంచె ఏర్పాటు చేయించారు. మండల కేంద్రంలో మాత్రమే ఈ కంచెలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికి 4 నియంత్రికలకు కంచె ఏర్పాటు చేశారు. మిగతా వాటికి ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

నేడు గౌడ సంఘం సమావేశం

పూడూరు: పూడూరు మండల గౌడ సంఘం సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ తెలిపారు. ఎన్కెపల్లి రెవెన్యూ శివారు హనుమాన్ మందిరం ఎదురుగా ఉన్న వ్యవసాయ క్షేత్రంలో ఉదయం 11.30 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి గౌడ కులస్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సంఘం అభివృద్ధికోసం చర్చించుకోవటంతో పాటు సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేస్తారని అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజన సౌకర్యం ఉంటుందని వెల్లడించారు.

ధర్మాన్ని రక్షిద్దాం



గొడుగోనిపల్లిలో సర్పంచి పూజలు

దోమ, న్యూస్‌టుడే: ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని కాపాడుతుందని సర్పంచి నర్సిములు, వేద పండితుడు శ్రీకాంత్‌రావు అన్నారు. శనివారం దోమ మండలం దోర్నాల్‌పల్లి అనుబంధ గొడుగోనిపల్లిలో ప్రతిష్ఠించిన గణనాథుడికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత హంగూ అర్భాటాల కంటే ఆధ్యాత్మిక భావన కల్గి ఉండాలని అన్నారు. ఎంతో పవిత్రమైన నిమజ్జనోత్సవంలోనూ తాగి ఊగుతూ కొందరు వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారన్నారు. ఇది మన సంస్కృతికి మంచిది కాదన్నారు. ఇకనుంచైనా యువతలో మార్పు రావాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు సత్యయ్య తదితరులు పాల్గొన్నారు. మండలం పరిధిలోని మోత్కూర్, దోమ, పాలేపల్లి, దిర్సంపల్లి, దాదాపూర్ తదితర గ్రామాల్లోనూ శనివారం వివిధ రూపాల్లో కొలువు దీరిన గణపతులకు పూజలు చేశారు.

రాయితీకి ముందే గొర్రెలు మృత్యు వాత



మృతి చెందిన గొర్రెలు

దిర్సంపల్లి (దోమ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కురుమలకు రాయితీకి ఇచ్చిన గొర్రెలు మృతి చెంది ఆర్థికంగా నష్టపోతున్నారు. దోమ మండలం దిర్సంపల్లికి చెందిన గోవిందమ్మకు ఇటీవల ఇచ్చిన 10 గొర్రెపిల్లలు చనిపోయాయి. ఈ గ్రామంలో ఈమెతో పాటు మిగతావారి వద్ద కూడా జీవాలు చనిపోతుండడంతో ఏం చేయాలో తోచడం లేదని వాపోతున్నారు. కిష్టాపూర్‌లోనూ అదే పరిస్థితి నెలకొంది. వైద్యం అందిస్తే కోలుకుంటాయి. కానీ పశువైద్యులకు చెప్పినా పట్టించుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా వైద్యులు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని కోరుతున్నారు. ఇటు రాయితీ డబ్బులు అందకుండానే మృత్యువాత పడుతుండడంతో ఏం చేయాలో తోచడం లేదని వాపోతున్నారు.

హలో ఈనాడు

పరిగి	:	8008573272
దోమ	:	8008573274
కుల్కచర్ల	:	8008573275
పూడూరు	:	8008573276
కుల్కచర్ల గ్రామీణ	:	7093981580

పూడూరు:

సమస్య: ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో గ్రామంలో ఎక్కడ చూసినా బురదమయంగా మారుతుంది. సరియైన అంతర్గత మురికి కాలువలు లేకపోవటంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

– జంగయ్య, తిమ్మాపూర్

సమాధానం: అవసరం ఉన్నచోట కాలువల నిర్మాణం చేపట్టేందుకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాం. రాగానే పనులు చేపట్టి మస్యను తీరుస్తాం.

– అంతమ్మ, సర్పంచి.

సమస్య: పొలాల వద్ద పండ్ల మొక్కలు నాటుకునేందుకు కావలసినవి అడిగితే తమకు అవసరం ఉన్న రకాలు ఇవ్వటం లేదు. ఆసక్తి ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది.

– శంకరయ్య, నిజాంపేట్‌మేడిపల్లి

సమాధానం: ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న రకాలు పంపిణీ చేశాం. రైతులు ముందుకు వచ్చి తమకు కావాల్సిన రకాన్ని అడిగితే పక్క మండలాల నుంచి తెచ్చుకునే విధంగా చర్యలు తీసుకుంటాం.

– రాములు, ఏపీవో.

పరిగి

పరిగిలో పోలీసులు కవాతు



వీధుల్లో కవాతు చేస్తున్న పోలీసులు

పరిగి, న్యూస్‌టుడే: వినాయక ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పే క్రమంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరంగా పర్యవేక్షణ చేస్తున్నారు. అదనపు బలగాలను రప్పించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై క్రిష్ణ తెలిపారు.

రోడ్డు మరమ్మతు పనులు చేపట్టండి

పరిగి, లక్ష్మీదేవిపల్లి: పరిగి మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును మరమ్మతు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామానికి సమీపంలో స్టీలు కర్మాగారం ఉండటంతో నిత్యం పెద్ద పెద్ద వాహనాలు వచ్చి వెళ్తుంటాయని దీంతో తరచూ రోడ్డు గుంతలు పడి వర్షాలకు మరింత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా సాఫీగా వెళ్లడం లేదని రోడ్డును వెంటనే మరమ్మతు చేసి అవస్థలు తీర్చాలని కోరుతున్నారు.



ధర్మశాలలో..



ప్రత్యేక అలంకరణ మధ్య బోయవాడలో..



బాహర్‌పేట హనుమాన్ మందిరంలో వినాయకుడు



పూడూరులో...

పార్వతీ తనయునికి భక్తజన వందనం!

పరిగి, న్యూస్‌టుడే: పరిగి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం మండపాలను రకరకాలుగా తయారు చేశారు. రాత్రి సమయంలో ప్రత్యేక పూజలు, భజనల మధ్య భక్తి శ్రద్ధలతో ప్రతిష్ఠించారు. నిత్య పూజలు ప్రారంభించారు. విద్యుద్దీపాల మధ్య మండపాలు ధగధగలాడుతున్నాయి. ఇళ్లలో ప్రత్యేకంగా పూజాది కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారికి తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించారు. పరిగి పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడు మేఘాలలో విహరిస్తున్నట్లుగా ఉండగా వల్లభ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం గజరాజు మీద ఉన్నట్లుగా ఉంది. ఇవి ఎంతగానో చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఇతర ప్రాంతాల్లో సాధారణంగానే విగ్రహాలు ఉన్నా వాటిలోనే కాస్త కొత్తదనం కనిపించేలా మండప నిర్వాహకులు దృష్టి సారించారు.



ముజాహిద్‌పూర్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు



వినాయక పూజలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు

రాపోల్ (పరిగి): పరిగి మండలంలోని రాపోల్ గ్రామంలో శనివారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. మండల ఉపాధ్యక్షుడు ఉప్పరి రవి, గ్రామ సర్పంచి వెంకటరమణ, మాజీ మండలాధ్యక్షురాలు గాంద్ర సరస్వతి తదితరులు పూజల్లో పాల్గొన్నారు. కరవుతీరా వానలు పడాలని సమృద్ధిగా పంటలు పండాలని కోరుకున్నట్లు తెలిపారు.

కుల్కచర్ల, న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాలను కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు చౌడాపూర్, మందిపల్, తిర్మలాపూర్ తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. యువజన సంఘాలు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను అందంగా అలంకరించారు.

పూడూరు: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి పండుగను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలు, వీధుల్లో ప్రత్యేకంగా తయారు చేసిన మండపాల్లో వినాయకులకు పూజలు చేసి ప్రతిష్ఠించారు.



కుల్కచర్లలో చిన్నారులు ఏర్పాటు చేసిన మట్టిగణపతి



ఇప్పాయిపల్లిలో పూజల్లో స్థానికులు



పూడూరు ఆసుపత్రి పక్క వీధిలో...



కండ్లపల్లిలో విగ్రహ ప్రతిష్ఠాపనలో భక్తజనం

పర్యావరణ పరిరక్షణకు కృషి

పరిగి: పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తున్నట్లు అంతర్జాతీయ వైశ్య సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మలిపెద్ది మేఘమాల, ది గ్రెయిన్ మర్చంట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మలిపెద్ది ప్రభాకర్ అన్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా శుక్ర, శనివారాల్లో పట్టణంలోని 200 మందికి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కరవు కాటకాలకు కలుషిత వాతావరణమే కారణమని చెప్పారు. వచ్చే ఏడాది ముందుగా ప్రణాళికను తయారు చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన ప్రాంతాల్లో ఉచితంగా అందజేస్తామని అన్నారు.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న మేఘమాల

డీజేలకు అనుమతి లేదు

కుల్కచర్ల: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని కుల్కచర్ల ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా ఇంతకు ముందే డీజేలను కలిగి ఉన్న వారిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు వివరించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.

విద్యుత్తు కనెక్షన్ల మంజూరు...

కుల్కచర్ల: నిబంధనల మేరకు రూ.500 చొప్పున ట్రాన్స్‌కోకు చెల్లించిన మండపాలకు తమ సిబ్బంది విద్యుత్ కనెక్షన్లను ఇచ్చినట్లు ట్రాన్స్‌కో ఏఈ రవిచంద్రారెడ్డి తెలిపారు. తద్వారా ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఉండటానికి వీలు ఏర్పడుతుందని అన్నారు. ఇంకా ఎవరైనా అధికారికంగా కనెక్షన్‌ను తీసుకోకపోతే తమను సంప్రదించాలని సూచించారు.

సామర్థ్యాల కోసమే పరీక్షలు

దోమ, న్యూస్‌టుడే: విద్యార్థులకు త్రీ ఆర్స్‌పై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి సామర్థ్యాలు గ్రహించాలని విద్యాధికారి హరిశ్చందర్ అన్నారు. శనివారం దోమ మండలం కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో త్రీ ఆర్స్‌పై కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో పరీక్షలు నిర్వహించి గ్రేడ్లు వేస్తున్నారు. ఉన్నతస్థాయిలో ఇది జరగడంలేదని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. రాయడం, చదవడం తప్పని సరిగా నేర్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌పీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



బోర్డుపై అవగాహన కల్పిస్తున్న విద్యాధికారి

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES

CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Value Cars: All types of cars Buying, Selling and Exchange park & Sale also available Srinivasa colony, Mahabubnagar Cont: 9985327274, 9440415599.

BUILDING & CONSTRUCTION

ARCHITECT & ENGINEERS

HMDA/ GHMC/ DTCP. Building Plans & Designs, Layout Permissions Online Submissions / Approvals LRS Shortfalls. 9030745554.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Deluxe Flats Jaya Nagar Beside HMT Shatavahana Nagar, (1190 Sft, 1065 Sft, E/F) 1050 Sft, N/F, Accupy Below 6 Months ✆ 9949982727

S.Ft 3,300/- లకే VJA బందరురోడ్డు దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్టుమెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర: 73372 43565, 94401 20033.

S.Ft 2,800/- లకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (VJA), IT పార్కు వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్‌వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565.

LAND FOR SALE

బందరు పోర్టు సిటీ నుండి 8 KM దూరంలో, విజయవాడ రోడ్డు ఫేసింగ్, 24 నుండి 32 ఎకరముల వ్యవసాయభూమి అమ్మకమునకు కలదు. ✆ 98481 27876.

మెదక్ జిల్లా నర్సాపూర్ పరిసరాలలో నీటి వసతి ఉన్న 10 ఎకరాల వ్యవసాయ భూమి కావలెను. ఓనర్స్ మాత్రమే. సంప్రదించండి సెల్: 9182119071

శ్రీశైలంహైవే, కర్నూల్ టోల్ ప్లాజ దగ్గర, హైవే ఫేసింగ్, 8 ఎకరముల భూమి 700 ఫీట్ హైవే ఫేసింగ్ క్లీయర్ టైటిల్ అమ్మకానికి కలదు. 7997055014.

JOBS

కేఫెటేరియాలో పనిచేయుటకు క్యాటరింగ్ సర్వీస్‌లో అనుభవం కల్గిన యువతి, యువకులు కావలెను. Direct Job. జీతం: 10000/- ✆ 8885216002.

మెడిలైఫ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం కల్గిన నర్సులు, ఆరోగ్యశ్రీ బిల్లింగ్, కార్పొరేట్ బిల్లింగ్, రెస్పిరేటరీ థెరపిస్ట్, సెక్యూరిటీ, హౌజ్ కీపింగ్ సిబ్బంది కావలెను. సెల్: 99083 41991.

TV 45 న్యూస్‌నందు పనిచేయుటకు విడియో ఎడిటర్స్ సబ్ ఎడిటర్స్, గ్రాఫిక్స్ డిజైనర్స్ స్క్రిప్ట్‌రైటర్స్, ప్రోగ్రాం డైరెక్టర్స్, కెమెరామెన్స్, మేకప్‌మెన్స్, HR ఆఫీస్‌బాయ్స్, సెక్యూరిటిగార్డ్స్, తెలుగు డిటిపి, యాంకర్స్, అన్ని ఏరియాలలో రిపోర్టర్స్, కొత్తవాళ్ళకు అవకాశం అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Shyam Prasad Broad Casting Hyd. ✆ 9502921983/ 7386926221/ 7036656909.

MARKETING / SALES

Wanted Mktg Executives M/F for Promotion of Home Cleaning Liquids, Sal + Incentive + Veh Allowance. 8978216189/ 9133340953.

TOURS & TRAVELS

ఇండియన్ టూర్స్ & ట్రావెల్స్ గుజరాత్ 4 జ్యోతిర్లింగాల యాత్ర రూ॥ 18500/-, శ్రీలంక రామాయణ యాత్ర రూ॥ 42,000/-, టూర్ మొత్తం అన్ని వసతులతో ✆ 9963984131/ 8790006131



POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.



Car Car Cars any Model, any Condition & Any State we are Purchasing, Spot cash at Your Doorstep.Free Transfer ✆ 8074580477/9700327874

అన్ని రకాల పెట్రోల్ మరియు డీజిల్ కార్లు అమ్మదలచినవారు, కొనదలచినవారు సంప్రదించండి. Mr. శ్రీనివాస్ Ph: 9246343534, ఫైనాన్స్ సౌకర్యం కలదు.

VEHICLES FOR SALE

ట్రాక్టర్ అమ్మబడును: HMT ట్రాక్టర్ 25HP- స్ప్రేయర్ ట్రాలీ, కల్టివేటర్ & రోటోవేటర్‌తో కలిపి ట్రాక్టర్ అమ్మబడును. సంప్రదించండి: 9866140026

VEHICLES WANTED

Wanted Indica (Taxi Plate) One Year Old For Call Center On Trip & Package Basis. Ph: 9949082602.



In- House Franchisee for Cab Indians, Segment of Tours & Travels without Investment Min: 10th Qlf. Ph: 8978857817

WANTED DEALERS / AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

AYHC Pharmacy ప్రొడక్ట్స్ Hyderabad మెడికల్ షాప్స్ సప్లై/ కలెక్షన్ డిస్ట్రిబ్యూటర్స్ పెట్టుబడిపై 40% ఆదాయం 8500906282.

BUSINESS OFFER

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 9515098715.

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790349969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

Wanted Invester, Sleeping/ Working Partners With 10 to 25Lakhs Immediate. 3yrs Old Company For Expansion ✆ 8639437096

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

అత్యంత ఆదరణపొంది 31-8-17న ముగియనున్న LIC పాలసీ. 6 రకముల బెనిఫిట్స్, తక్కువ రేటు ఎక్కువ ఇన్సురెన్స్, M.B.తో మళ్ళీ పొందలేని ఆఫర్ కుటుంబ సభ్యులందరికి అనువైనది తప్పక నేడే సంప్ర ✆ 9494611640

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

హైదరాబాద్‌లోని పేరొందిన & లాభాన్నివ్వగల స్కూళ్ళు టేకోవర్ నందు ఆసక్తి గల పార్టీల కొరకు అన్వేషిస్తున్నవి. సంప్ర॥ 9985099285

నాగేంద్ర కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ & హైడ్రాలిక్ మిషన్స్ అమ్మకం. తయారైనవి కొంటాం, Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, వైజాగ్ ✆ 88850 99387. (నో ఛార్జెస్).

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజిల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

XEROX

Pay Rs: 33,000/- Bal. Instalments. New/ R.C. Canon I.R. 3300/ 3225, Xerox 5755, Colour M/Cs Sale/ Exchange/ B.Price ✆ 9849563691/ 9849563681



30 Yrs. Expert Advice. Attractive Elevations, Architectural, Structural, Vastu, Online Permissions. GHMC/ HMDA/ DTCP. ✆: 9000933140



WANTED

Wanted Dietician, Qual: Degree/P.G In Food & Nutrition, Experienced Or Fresher To Work In VLCC Karimnagar. Contact: 9030657517.



B.Sc. (Agriculture) icar acredited low fee. Limited Seats. Ph.D. (Regular/Part Time) Cell: 79012 42909, 96761 18505.

NIFS (నేషనల్ ఇన్‌స్టిస్ట్యూట్ ఆఫ్ ఫైర్ & సేఫ్టి నందు అడ్మిషన్లు కలవు. విద్యార్హతలు: 10- ఏదైనా డిగ్రీ (ఇన్ టెక్నికల్, కొల్లాబొరేషన్ విత్ అన్నామలై యునివర్సిటీ. సంప్ర: 040- 27718866/ 7207201556



MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మొల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 9100720757



OLD AGE HOME

Susheel Foundation Oldage Home. Homely Atmosphere Personal & Medical Care, Veg Food, @ Madinaguda, Miyapur ✆ 9030008981, 9030217194

Shiridi Sai Old Age Home Homely Atmosphere 24hrs Personal Medicalcare KPHB, Miyapur, Yadagirigutta ✆ 9391036931 / 9246585901

ప్రేరణ ఓల్డేజ్‌హోమ్ & హోమ్‌కేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన పడ్డవారికి 24గం॥ మీ ఇంటి వద్దనే సేవలు. చేయుటకు నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 9848432559/ 7658930880

డాక్టర్లతో with మెడిసిన్స్ శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం. ఆర్థో, ఫిజియో, సైకోలకు నర్సులతో 24 గం॥ కేర్ భార్య, భర్తలకు బెడ్‌పేషంట్స్‌కు ప్రత్యేక రూమ్స్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765.



Consult 30yrs Expert Before You Buy. Vaastu, Technical LRS / GHMC / HMDA / DTCP Permissions. Architect- Structural Services. ✆:9000933140

FLAT FOR SALE

Premium 2 & 3 BHK N/E/W Face in Attapur Nr. Mantra Mall, Ready 2 Move, Mini Gated, Car Park, 100% Vasthu. ✆ 7661928927/ 9848441439.

Kondapur, Maseedbanda Deluxe Flats For Sale 3BHK E/F 1680 (Sft), 2BHK W/F 1240 (Sft) As Per GO 86. Ready to Occupy ✆ 9290066954

RTC'x'Roads 2&3BHK Flats 1170, 1550 Sft Ready to Occupy, 100% Vastu, Near Devi Theatere ✆ 8466023643/ 9291369426 www.gov.today/tours/ind/ sv/sv_signature/index.html

1St Floor Flat For Sale. 2BHK, Lift, Modular Semifurnished, 2 Balconies, 2 Bathrooms, Security Door To Balcony Road Facing Excellent Rent Value. Cellar Parking 950Sft. Matrusri Abode, Rk puram Flyover, Neredmet X Roads. ✆ 9544062036

Manikonda 2BHK & 3BHK Deluxe Flats 1005, 1605, 1695 Sft East Face for Sale Contact: 7032212462

East Facing, 1510 SqFt, 3 Bed Room, 3 Bath Room, Vidya Nagar (Reliance Fresh) Contact: 8639664172.

2 BHK, East Face, Marble Floor, Full Furnished, False Ceiling, Car Parking, 1150sft, Shilpanagar, Nagaram. ✆ 7799776671, 9391367397

Premium 3BHK Flat 2200 Sft E/F in Bairamalguda, LB Nagar, Semi Gated, Sagar Enclave 83.5 Lacs Neg ✆ 9912788722/ 9848441439

Pragathinagar Opp: JNTU 2BHK Ultra Deluxe Flats 1040 Sft N/W/F with Car Park, Manjeera. Ready to Occupy ✆ 9866103020

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

HOUSE FOR SALE

Chengicherla, Narapally Delux Indp houses 150, 167sqyd, E/F, W/F, 100%Vastu, Just 1.5km from Wgl Highway.✆ 9949918333, 7799113149.

Sainathapurm. Asrao Nagar South Facing Ind House In 300sq.yds With 1400sft FF+ 700sft GF Total 3 Portions For 130 Lacs. No Brokers Pl. Cont: 9848058841.

Deendayal Nagar, Old Safilguda, North Facing Indp. Houses 112 Sq.ys 3 floors Ph: 8639859817, 9885796021.

House for Sale 150,100 N/F Medipally Ready to Occupy 133, 166 W/F Adarsha Nagar Near Kalyanapuri Booking Vasisth Group ✆ 8466006633/ 9700066693

Vijayawada Officers Colony 178 Sq.Yards Duplex House for Sale. Bank Loan, Gated Community, 4 KM Rly. Station. No Brokers. ✆ 92475 88612.

LAND FOR SALE

13 Acars Land For Sale Burgula (Village) Faruq Mandal, Shadhnagar Contact 7780629893/ 9705831008.

24 Acres of NALA Converted Land in Kodangal to Hyderabad Higway having road facing of 0.73kms, With is 2kms away from kodangal town intrested candidates may cont: 9848623513.

అనంతపురం జిల్లా, D.హీరాహాల్ మండలం, గుడిసెలపల్లి గ్రామం దగ్గరలో 40 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. ✆ 94938 30671.

PLOT FOR SALE

Auto Nagar, 320 Yrds, East, Commercial Plot with LRS. Behind H.P Pump. 34,000 Per yard. 9652160007.

Warangal Highway Facing -1400 Sq.yds HMDA Plot For Sale @ Bhongir. Bank Loan Available. Call: 7680889982/80

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

222 Sq.Yds, S/F, Sairam Nagar Cly, Hydershakote, Opp: Aarmy School, @ 35K & Suncity, 530 Sq.Yds, E/F, @ 25K, Both Huda Layout. Ph: 9346601919

ORR Facing Developed Open Plots, Flats in Gated Community Ideal For Villas, apartments Construction 267, 311 Yds @ 7200/- Club House, S.Pool etc. ✆ 7981083826/ 9246505643

Nadergul Near Spoorthy Engg College, E/F 205Sqyds, Well Developed Colony. Cont:9110768028

Sainikpuri Beside Janapriya Villas GHMC Approved Layout East Facing 183 Sqy. West Facing 166 Sqy Plots for Sale ✆ 9885715039/ 9703127766

Kothapet HUDA Complex 340 Yds Plot S/F Near HUDA Colony 35x80 with LRS Permission for Urgent Sale. ✆ 7993879054

హయత్‌నగర్ తుప్రాన్‌పేట్ గ్రీన్‌సిటి, మల్కాపూర్, చౌటుప్పల్, బాటసింగారం, అబ్దుల్లాపూర్‌మెట్, కోహెడ, పెద్దఅంబర్‌పేట్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మ/ కొనబడును ✆ 9885554302

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, పసుమాముల, AL నగర్, భవానినగర్, మునగనూర్, కొహెడ, అ॥మెట్, బాటసింగారం, తూప్రాన్‌పేట్‌లలో ప్లాట్లు కొనబడును. నరేందర్‌రెడ్డి. 9948946434

కేవలం రూ: 1,25,000/- లకే 200 చ॥గ॥ల ఇంటి స్థలం హైదరాబాద్ (రామోజీ ఫిలింసిటి) చౌటుప్పల్ సమీపంలో NH:9, క్లీ॥ టైటిల్ స్పాట్ రిజి॥ ✆ 9948078062, 9848305444.

శేరిలింగంపల్లి మున్సిపల్ ఆఫీసు ఎదురు నార్నే ఎస్టేట్స్, సెంట్రల్ పార్క్- ఫేజ్-II, ప్లాట్ నెం. 167, EF - 300 చ.గ. అమ్మబడును. ✆ 96863 47350, 81794 15328.

వినాయక చవితి స్పెషల్ ఆఫర్ 3 గ్రా॥ గోల్డ్ కాయిన్ ఫ్రీ॥ వరంగల్ హైవే యాదగిరిగుట్ట @ ఆలేర్ టౌన్‌లో హైవే ఫేసింగ్ వెంచర్ నందు DTCP అప్రూవ్డ్ పొందిన లేఅవుట్‌లో ప్లాట్స్ విత్ బ్యాంక్ లోన్, వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అవకాశం: 9533392799.

AP నూతన రాజధాని ఆనుకొని CRDA పరిధిలో 114 ఎకరాల్లో గేటెడ్ కమ్యూనిటి వెంచర్ నందు స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్స్ కలవు. 96760 38745.

బీబీనగర్ వరంగల్ హైవే NIMS, AIIMS, యాదాద్రి కలెక్టరేట్ Officeకి అతి దగ్గరలో HMDA Normsతో గే॥కమ్యూనిటీలో అన్ని Devతో 100, 150, 300 గ॥ల ప్లాట్లు అతి తక్కువ ధరలో సంప్ర: 9908017659

శామీర్‌పేట్, కరీంనగర్ హైవే Facing, ORR దగ్గరలో HMDA approved Layout L.P.No.05/LO/Plg/HMDA /2017, Nalsar, BITS కి దగ్గరలో గే॥ కమ్యూనిటీ మరియు అన్ని Dev. తో 120, 200, 400 గ॥ల ప్లాట్లు Bank loan facility సంప్ర॥ 9908017659.

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265


చేగుంట – తూప్రాన్ మధ్యలో నేషనల్ హైవేకు దగ్గరలో 242 గజాల ప్లాట్లు అతితక్కువ ధరకే అమ్మకమునకు కలవు. సంప్ర॥ ✆: 7780367642.

LEASE / SALE

12 Acres Agri Land with 5 Acres Mango Garden for Lease. Fencing, Bore, Drip, Maali Room, Goushala with Two Cows at Dakur Village near Jogipeta Contact: ✆ 9490118870/ 8008572358.

AGRICULTURAL LANDS

3 Ac 10 Yr Mango Farm, Bore, Tank, Dairy Shed, Wman Room, 20 Km From TPTY For Sale. ✆ 9908574441



Independent 3BHK 2nd Floor Full Wood Work 24Hrs Water West Marredpally Syndicate Bank Colony. Ph: 9849039053

COMMERCIAL

Independent New Building Facing Malakpet to Dilsukhnagar Main Road beside SBI having Cellar Plus, 1st, 2nd, 3rd & 4th Four Floors measuring about 4000 Sft Each Floor available for Rent in part or full. Highly Suitable for Showrooms Poly Clinic, Diagnostic Centre, Etc ✆ 9849025127/ 9949797466/ 9000094953



Wanted Field Staff min 6 Months Exp for Hyd City Sal: 10-12000 + TA+ DA, MKR International Co. ✆ 9948112204/ 9703355442

Wanted Employes for News channel (1)Editors/ Sub-Editors (Eng/Tel), Dtp operators (Eng/Tel) Graphic Designers & Video Editors Exp Candidates Preferred Sal; 12k-25k news Developers Qual; B.Tech/ MBA/MCA/Any degree (Freshers can also Apply) ✆ 8106573076 @Hyderabad

Fresh/ Exp. Lawyers- Law Firm- Litigation (all courts), Transactions, ADR's J'Hills 9160099112

Urgently Required in A Cold Chain Company Post Harvest Management Executive Qualification: B.Sc/ M.Sc. in Agriculture with 1-2 Years of relevant work experience in Post Harvest Management & Marketing/ Cold Chain. Location- Hyderabad. Email Us: kp@ecozensolutions.com

Wanted DRA/ NON DRA Collection Exe for Credit Card Telecallers & Team Leaders for Doing Collections. Two Wheeler Must. ✆ 7702422444/ 9912989999.

Wanted 2 Persons For Goods Procurement, Order Processing & Delivery. Contact: 9963667676 Lingmpalli.

AUTOCAD D'men In PreDCR, Arch-structural 3DsMax. Experts For Elevations, Interiors. Site Engrs. All 2yrs. exp. Sal 30K. ✆:9000933140.

Start Your Business Free Training For B.Tech, Polytechnic, Diploma Holders 9441834349. Separate Batch For Women.

Walk-in Interview for Publishing Co., Any Graduate E/M can apply. (Freshers, 1-2yrs Exp) Cont: 9666126662/ 7981170229, Begumpet, Hyd. careers@citationsinternational.com

Wanted Electricians/ Helpers Freshers/ Experienced. Qualification: 10th, Inter, ITI. Attractive Salary. ✆ 9705208246/ 8019121946.

Job Openings in Airlines: Qlf: Any Graduation, Age: 18 to 28 yrs. with good communications. Techmate ✆ 9666696318 / 9666696085.



EENADU CLASSIFIEDS



Urgently Require Delivery Boys For Secunderabad & Hyderabad Areas Salary Rs 12000/ Month + Fuel Rs 200/ Day and Mobile Rs 500/ Month. Ph: 9948433358

Wanted Delivery Boys Hyd All Locations Own Bike & DL Must Sly Rs-10500 + Fuel + ESI, PF, Insurance. & Franchise Rs-15 per Each Delivery Every 15 Days Payment. ✆ 7660063938/ 9059006644

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

Nirmaan Is Hiring For Project Managers/ Coordinators (Nlg, Guntur, Hyd) 2-5 Yrs Exp. ✆ :9912456348, thehr.vhl@gmail.com

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

Prajay Inviting Experienced Marketing Persons for Venture at Shamirpet Salary + Incentives. Contact: 9182135265.

L.B.నగర్‌లో మా సంస్థలో పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు కావలెను. వ॥ 18-40 సం॥లు అ: 10th - డిగ్రీ. Sal: 6000/- pm ✆ 9618117892/ 9966278281.

సోనాలిక ట్రాక్టర్స్ వారి రాయల్ ట్రాక్టర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ మేనేజర్‌లు, సేల్స్ ఆఫీసర్‌లు, మెకానిక్స్, రిసెప్షనిస్ట్, అకౌంటెంట్స్ కావలెను. విద్యార్హత అర్హతలకు పరిమితి లేదు వెంటనే సంప్రదించగలరు. 8978234568.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

UBER BIKE TAXI: మీ 2-వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (MALES). ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ - 9030225252.

కర్ణాటక కొప్పళ జిల్లాలో కుష్టగి పట్టణం దగ్గరలోగల కోళ్ళఫారంలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ మరియు ఫారం మేనేజర్స్ కావలెను. ✆ 78299 28044.

షిర్డిసాయివృద్ధుల ఆశ్రమములో పనిచేయుటకు లేడి ఆఫీస్ అసిస్టెంట్స్, లేడి కేర్‌టేకర్స్, లేడి వంటమనుషులు, నర్సులు, ఆయాలు, డ్రైవర్స్, భార్యభర్తలు కావలెను. సం॥ 9246585901

LIC ఏజంటుగా పనిచేస్తు కమీషన్‌తో పాటు ల్యాప్‌టాప్, కారు, హౌసింగ్ లోన్, ఇతర సదుపాయములు Rtd, స్త్రీలు, నిరుద్యోగులు అర్హులు. ట్రైనింగ్ ఇవ్వబడును ✆ 9246508126/ 8919727057

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రిఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

హాస్టల్ నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. ఊడ్చుటకు, తుడుచుటకు, అంటులు కడుగుటకు కావలెను. ఉచిత వసతి+భోజనం+మంచి జీతం కలవు. 96662 41000.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

గుంటూరులోని శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు భోజనం తయారు చేయుటకు అనుభవం కలిగిన వంట మాస్టర్లు కావలెను. ✆ 90149 49999.

వికారాబాద్ పట్టణం, రైల్వేస్టేషన్ రోడ్‌లోగల R.J. కంఫర్ట్ లాడ్జిలో పనిచేయుటకు రూం బాయ్స్ (25 సం॥లోపు) & క్లీనింగ్‌కు ఆలుమగలు కావలెను. సెల్: 9246339415

తెలుగు లేడీ టెలీకాలర్స్ కావలెను. P/F Time Day/ Night Shifts మీ ఇంటి వద్దనే ఉంటూ డైలీ 8Hrs ఫోను మాట్లాడుతూ నెలకు 6000/- జీతం హాస్టల్ వసతి కలదు. ✆ 9154326319

కోఠిలో హాస్టల్ కొరకు ఒమిని వ్యాన్ నడుపుటకు అనుభవం గల డ్రైవర్ కావలెను. మంచి జీతం + వసతి కలదు. ✆ 7893956655.

వాంటెడ్ హౌజ్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, స్టాఫ్ మార్కెటింగ్ మ్యానేజర్స్ ఆపరేషన్ మ్యానేజర్స్ హాస్పిటల్ Exp 3-5yrs. Contact: 7658920011/ 040-65995556

సరైన ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారా? "GROW" ప్రోగ్రాం ద్వారా కీలకనైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తాం. వ॥ 18-30. మెహిదీపట్నం ✆ 9100392593/ 7032901275.

30 సం॥ల అనుభవం గల కన్‌స్ట్రక్షన్ కంపనీ కొరకు అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్స్, డెవలప్‌మెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ కావలెను. టీమ్‌లీడర్స్, హౌస్‌వైఫ్స్ & రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ప్రాధాన్యత. సంప్ర॥ 9885169696.

తెలుగు లేడీ టెలికాలర్స్ కావలెను. మా లేడీస్ హాస్టల్‌లో ఉంటూ Job చేయుటకు కావలెను. జీతం: 8000/- నుండి 15,000/- వరకు. Ph: 9154326219.

హౌస్ వైరింగ్ కొరకు 10సం॥ల అనుభవం కలిగిన ఎలక్ట్రీషియన్స్ కావలెను. 2సం॥ అనుభవం కలిగిన హెల్పర్స్ కావలెను. చిప్పింగ్ & వైరింగ్ స్లాబ్ పైపింగ్ & బోర్డు ఫిట్టింగ్స్ చేయుట వచ్చి ఉండాలి ✆ 9246541041- KP,Hyd.

MARKETING / SALES

Wanted Sales Exec For Paripoornanda Swamiji's Natural Products. gowdurbar@gmail.com, 9133344325.

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ప్రభుత్వ కాంట్రాక్టర్ వద్ద మండలాల వారిగా పనిచేయుటకు M/F మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9100639214/ 9133511799

FACULTY / TEACHERS

Wanted Vice Principal English Teacher, Driver for a School Near Dundigal Airport Accomodation Provided Ph: 9849078989 Also Counsellor at Secunderabad College ✆ 9848288989

DRIVERS

Wanted Drivers for Cabindians part/ full time with/ without badge no. min 3 years experience call: 9581893229.

ఉబర్, ఓలాలో కారు నడుపుటకు Badge నెంబర్ కలిగిన డ్రైవర్స్ కావలెను. జీతం: 15,000/- లేదా Tripకు 50/-రూ॥ ఇవ్వబడును. ✆ 7337472690

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593

Pharmacists కావలెను. Diploma/ Bachelor (PCA) కల్గిన అభ్యర్థులు & Exp కలిగినవారు కావలెను. ✆ 9014590057/ 7036047771.

SECURITY GUARDS

Watchman/ తోట పనికి గండిపేటలో భార్యభర్తలు కావాలి. గది ఇవ్వబడును. ఫోన్: 9704567031, 7674805132.



కావేరిపుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

11/9/17 కావేరి పుష్కరాలు భో॥వ॥ 6 రో॥ 9 యా॥ 7500/- కావేరి పుష్కరాలతో దక్షిణ దేశయాత్ర 11 రో॥ 25 యా॥ 12500/- భాస్కరరావు. 9848486847/ 9989649141

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శిరస్త్రాణం లేకుంటే.. ఇంధనం లేదంతే!

(మొదటిపేజీ తరువాయి) ఒక పాయింటు నుంచి మొదలుకొని అయిదు పాయింట్లు.. ఇలా సవరించిన చట్టంలో 17 రకాల ఉల్లంఘనలకు గరిష్ఠంగా ఒకటి నుంచి అయిదు పాయింట్లు నమోదు చేస్తారు. రెండేళ్ల కాలంలో 12 పాయింట్లను దాటితే చోదక అనుమతిని ఏడాదిపాటు రద్దు చేస్తారు. పునరుద్ధరించిన అనంతరం మళ్లీ 12 పాయింట్లు దాటితే రెండేళ్లు.. మళ్లీ పునరావృతమైతే మూడేళ్లపాటు అనుమతిని రద్దు చేస్తారు. నేర్చుకునే(లర్నింగ్) సమయంలో అయిదు పాయింట్లు దాటినా అనుమతి రద్దవుతుంది. రద్దయిన సమయంలో వాహనం నడిపితే జైలు శిక్ష విధిస్తారు. ఈ విధానంలో మద్యం తాగి వాహనాలు నడిపేవారు, ప్రమాదాలు చేసి, మరణాలకు కారకులయ్యేవారికి చుక్కలు కనిపించనున్నాయి. ఈ కేసుల్లో చిక్కినవారి పేరిట గరిష్ఠంగా అయిదు పాయింట్లు నమోదు చేస్తారు. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం... రహదారి ప్రమాదానికి కారకులై మృతి చెందిన సందర్భంలో కేసు నమోదు చేసినా.. వెంటనే బెయిల్ మంజూరు అవుతుంది. సవరించిన చట్టంతో బెయిల్ ఇవ్వకుండా రిమాండుకు తరలించనున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా ఇకపై ఊచలు లెక్కించాల్సిందే. వాహనదారులకు ముందస్తుగా అవగాహన కల్పించి అనంతరం తనిఖీలు చేపడతామని జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ తెలిపారు.

వైభవంగా కల్పశ్రీ అంతర్జాతీయ నృత్యోత్సవం

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్ నగరం శాస్త్రీయ, సంప్రదాయ కళారూపాల వికాసానికి అనువైనదని, అందుకు కర్ణాటక రాష్ట్రంలోని కల్పశ్రీ పర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ సంవత్సరం తమ అంతర్జాతీయ నృత్యోత్సవ నిర్వహణకు నగరాన్ని ఎంపిక చేసుకోవడం నిదర్శనమని తమిళనాడు మాజీ గవర్నర్ డా. కె. రోశయ్య అన్నారు. కల్పశ్రీ పర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ ట్రస్టు ఆధ్వర్యంలో మూడు రోజులు నిర్వహించే 2017-కల్పశ్రీ అంతర్జాతీయ నృత్యోత్సవాన్ని ఆయన శనివారం త్యాగరాయగానసభ సదనంలో ప్రారంభించారు. ప్రముఖ నృత్యదర్శకులు, ఉత్సవ నిర్వహణ సంఘం సారథి ఎంసీ సుజేంద్రబాబు స్వాగతోపన్యాసం, నాంది ప్రస్తావన చేశారు. యువకళావాహిని స్థాపక అధ్యక్షుడు, ఉత్సవ సంఘం సలహాదారు వైకె నాగేశ్వర్‌రావు ఆహ్వానం పలికారు. లోహిత, అక్షర వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జాతీయ, అంతర్జాతీయంగా ప్రసిద్ధి పొందిన పలువురు నర్తకీమణులు శాస్త్రీయ నృత్యాంశాలను ప్రదర్శించారు. కళాపోషకులు సారిపల్లి కొండల్‌రావు అధ్యక్షత వహించగా సతీష్, రత్నాకరశర్మ, డా. పి. మధుసూదన్‌రావు, ఎం. ఆదిత్యప్రసాద్, డా. కేవీ కృష్ణకుమారి, అనుపమామోహన్, సత్యవాణి, నాగరాజప్రసాద్ పాల్గొన్నారు.

మురిపించలేదు.. జడిపించలేదు!

(మొదటిపేజీ తరువాయి) కురుస్తుండటంతో అన్నదాతలు ఆకాశంవైపు ఆశగా చూస్తున్నారు. భారీ వర్షాలు కురవాలని వేడుకుంటున్నారు. శుక్రవారం రాత్రి మోమిన్‌పేట, పూడూరు, ధారూర్ మండలాల్లో మినహా మరెక్కడా మోస్తరు వర్షపాతం కూడా నమోదవలేదు. జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి... మోమిన్‌పేటలో 72 మిల్లీమీటర్లు, పూడూరులో 37.8 మి.మీ, ధారూర్‌లో 32.4 మి.మీ., వికారాబాద్‌లో 29.4 మి.మీ., దౌల్తాబాద్‌లో 29.2, కుల్కచర్లలో 26.4, మర్పల్లిలో 24.4, బషీరాబాద్, బంట్వారంలలో 23, తాండూరులో 25.4, దోమలో 22.8, కోట్‌పల్లిలో 22.6, పెద్దేముల్‌లో 22.4, నవాబుపేటలో 22, యాలాల్‌లో 21.2, కొడంగల్‌లో 13.6, పరిగిలో 8.6, బొంరాస్‌పేటలో 7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షంతో ఏపుగా ఎదుగుతున్న కంది, పత్తి పంటలకు మరింత భరోసా లభించిందని రైతులు చెబుతున్నారు. అయితే.... కాత దశలో ఉన్న పెసర పైర్లకు మాత్రం నష్టం జరిగేలా ఉందని వాపోతున్నారు.

సేంద్రియ సేద్యం.. లాభదాయకం

(మొదటిపేజీ తరువాయి) చిన్నచిన్న పరిశ్రమల్లో ఉద్యోగాలు చూపుతారన్నారు. వర్మి కంపోస్టు, బయోగ్యాస్ ఉత్పత్తులతో తెలంగాణలో తొలికేంద్రంగా ఆవిర్భవిస్తుందన్నారు. తాండూరులో కంది బోర్డు ఏర్పాటుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. తాండూరులో ఈఎస్‌ఐ ఆస్పత్రి ఏర్పాటుపై మంత్రి పి. మహేందర్‌రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, కార్మికసంఘాల ప్రతినిధులు తనను కోరారని, ఈ ప్రాంతంలోని నాపరాయి, సిమెంటు కార్మికుల సంఖ్యను తేల్చి, అందరికీ రిజిస్ట్రేషన్ చేయించాలని, అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తే రూ.100 కోట్లతో వంద పడకల ఈఎస్‌ఐ ఆస్పత్రికి వచ్చే నెలలోనే శిలాఫలకం వేసేందుకు తాను సిద్ధమన్నారు. ఈమేరకు పాలనాధికారిణి దివ్యదేవరాజన్‌ను ఆదేశించినట్లు తెలిపారు. చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు వద్ద తాను నాటిన మొక్క ఇప్పుడు వృక్షమైందని, ప్రాజెక్టు మాత్రం పూర్తికాలేదన్నారు. ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలనున్నట్లు వెల్లడించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తెస్తే నీటి లభ్యత పెరుగుతుందన్నారు.

అంతటా విస్తరించాల్సిందే

ఏకలవ్య ఫౌండేషన్ ప్రారంభించిన సేంద్రియ వ్యవసాయాన్ని ఇక్కడి రైతులు ఆకలింపు చేసుకొని, క్రమంగా జిల్లా అంతటా పది వేల ఎకరాలకు విస్తరింపజేయాలని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత కోరారు. తర్వాత రాష్ట్రమంతటా విస్తరించాలని ఆకాంక్షించారు. ఆరోగ్యకర పంటల్ని పండించేందుకు ఏకలవ్య ఫౌండేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మూడేళ్లుగా సేంద్రీయ విధానంపై 25 మంది యువకులను తీర్చిదిద్దిందన్నారు. సేంద్రీయ సాగు నేర్పించేందుకు కళాశాల ఏర్పాటు, రైతులకు శిక్షణ కార్యక్రమాలకు సదుపాయాల్ని కల్పించడంపై కొనియాడారు.

మా ప్రోత్సాహం ఉంటుంది

మంచి పంటలు పండించి, రైతులకు శిక్షణ ఇవ్వడం సంతోషకరమైన విషయమని రాష్ట్ర మంత్రి పి. మహేందర్‌రెడ్డి అన్నారు. ఇక్కడ పండించిన సేంద్రీయ పంటల దిగుబడులను మిగిలిన ప్రాంతాలకు పరిచయం చేయాలని సూచించారు. వంద ఎకరాల్లో ప్రారంభించిన సాగు వేలాది ఎకరాలకు విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో ఫౌండేషన్‌కు మా ప్రోత్సాహం ఉంటుందన్నారు. శిక్షణ కేంద్రానికి వచ్చే రహదారి దెబ్బతిందని, త్వరలో నిర్మించేందుకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

గ్రామాలతోనే దేశానికి బలం

అందరూ పట్టణాలకు తరలిపోతున్న తరుణంలో సేంద్రియ వ్యవసాయం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఏకలవ్య ఫౌండేషన్ సేంద్రీయ వ్యవసాయ పరిశోధన, శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మేలు చేసిందంటూ చేవెళ్ల ఎంపీ కొండావిశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. మరుగున పడిన సేంద్రీయ విధానాలను మళ్లీ నేర్పించేందుకు ఈ సంస్థ ద్వారా అవకాశం వచ్చిందన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బలోపేతం అవుతుందని స్పష్టంచేశారు. ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు బయోగ్యాస్ ఉత్పత్తి గురించి రైతులకు నేర్పించాలన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నర్సాపూర్ ఎంపీ గంగరాజు మాట్లాడుతూ... సేంద్రియ వ్యవసాయ కేంద్రం జిన్‌గుర్తిలో నెలకొల్పడం ఇక్కడి రైతులకు మంచి అవకాశం లభించిందన్నారు. సహజపద్ధతుల్లో వ్యవసాయం చేస్తే రైతులకు పెట్టుబడి తగ్గుతుందన్నారు.

రైతులు స్వాభిమానంతో బతకాలి

రైతులు ప్రభుత్వాలమీద ఆధారపడకుండా వ్యవసాయం చేసి స్వాభిమానంతో జీవించాలన్నది తమ లక్ష్యమని ఆ దిశగా వారిని తీర్చిదిద్దేందుకు ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా కృషి చేస్తున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) జాతీయ సహ కార్యదర్శి వి. భాగయ్య తెలిపారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రజలచేత, ప్రజల కోసం ఏర్పడిన ఏకలవ్య ఫౌండేషన్‌కు దిల్లీ, బెంగళూరు, విజయవాడ, కరీంనగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల దాతలు ఆర్థికసాయం చేశారని వారందరికీ కృతజ్ఞత తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్రలో తరుచూ రైతుల ఆత్మహత్యలతో మనసు ద్రవించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. పాలమూరు జిల్లా కల్వకుర్తికి చెందిన దంపతులు శిక్షణ కేంద్రానికి 12 ఎకరాల భూమిని ఉచితంగా ఇచ్చినప్పటికీ అక్కడ నీరు తక్కువ ఉండటంతో జిన్‌గుర్తిని ఎంపిక చేశామన్నారు. రూ.40 వేల నుంచి రూ.లక్ష వేతనాలు తీసుకుంటున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బ్యాంకు ఉద్యోగులు వంటి పది కోట్ల మంది చుట్టూ దేశం తిరుగుతోందని, అలాకాకుండా దేశంలోని 120 కోట్ల ప్రజల చుట్టూ తిరిగేలా చేయడం తమ కర్తవ్యమన్నారు. రూపాయికి కిలో బియ్యం ఇచ్చి రైతులు, రైతుకూలీలను అడుక్కు తినేలా ఎంతకాలం చేస్తారని ప్రశ్నించారు. నాగపూర్‌లో మహిళలు ఆవు మూత్రం ద్వారా ప్రాథమిక దశలో క్యాన్సర్ నివారణ మందు తయారుచేసి పేటెంట్ హక్కు సాధించారని, ఇక్కడి మహిళలు కూడా అలాంటి వి.మాలె సాధించగలరని ఆకాంక్షించారు. తాండూరులోని కేంద్రంలో నమూనాగా పంటలు పండించి ఆంధ్రప్రదేశ్, పాలమూరు, వరంగల్ వంటి ఇతర ప్రాంతాల నుంచి రైతులను రప్పించి వారంపాటు శిక్షణ ఇస్తామన్నారు. తద్వారా వారంతా మండలాల వారీగా రైతులకు సేంద్రీయ సాగుపై అవగాహన కల్పిస్తారన్నారు.




జిల్లా పాలనాధికారిణి దివ్యకు కార్మికుల సర్వేపై సూచిస్తున్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ

2022 వరకు సేంద్రీయంతో రైతులకు రెట్టింపు ఆదాయం

ప్రతి రైతుకు ఎకరా సాగుతో ఖర్చులన్నీపోగా రూ.50 వేలు మిగులుబాటు అయ్యేలా కృషి చేయడమే ప్రధాన లక్ష్యమంటూ ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి వెల్లడించారు. ఓఎన్‌జీసీ, ప్రముఖుల ఆర్థికసాయంతో సేంద్రీయ వ్యవసాయ కేంద్రం ఏర్పాటుకు 104 ఎకరాలను కొనుగోలు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 50 రెవెన్యూ డివిజన్లలో 25 వేల మంది రైతులను ఎంపికచేసి వారితో సేంద్రీయ వ్యవసాయం చేయిస్తామన్నారు. ఒక్కో ఎన్‌జీఓకు రెండు వేల ఎకరాల సాగు బాధ్యతలను అప్పగించే లక్ష్యం ఉందన్నారు. ఆరు దేశీయ ఆవులను కల్గి ఉన్న రైతులు పాలతోపాటు వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసుకుని, నెలకు రూ.20 వేల ఆదాయం పొందేలా శిక్షణ ఇస్తామన్నారు. అంతకు ముందు కేంద్ర మంత్రికి పాలనాధికారిణి దివ్యదేవరాజన్, ఉపపాలనాధికారి సందీప్‌కుమార్, ఎస్పీ అన్నపూర్ణ పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. సమావేశంలో హర్యానా ఎంపీ గోవింద్‌భరద్వాజ్, ఏకలవ్య ఫౌండేషన్ కార్యదర్శి వినోద్‌కుమార్, సీఈఓ సుబ్బరాంరెడ్డి, తాండూరు ఎంపీపీ లక్ష్మమ్మ, జిన్‌గుర్తి సర్పంచి పాపమ్మ, ఎంపీటీసీ బాలమణి, విపణి సంఘాధ్యక్షులు మాధవరెడ్డి, శాస్త్రవేత్త సుధాకర్, భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్‌రావు, నాయకులు బద్దంబాల్‌రెడ్డి, ప్యాటబాల్‌రెడ్డి, బొప్పిసురేష్‌యాదవ్, యు. రమేష్, నాగారం నర్సింహులు, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.






వికారాబాద్ అల్లీబాగ్‌లో..




కొత్తగంజ్‌లో మట్టి వినాయకుడు



శివరాంనగర్ కాలనీలో నెమలిపై గణపయ్య



బాలభవన్ వద్ద..



కన్యాలాల్‌బాగ్‌లో ..



కొడంగల్ చౌడేశ్వరి మాత ఆలయంలో



తాండూరులో సింహాలపై సవారీ చేస్తున్న విఘ్నాధిపతి

గణనాథ.. విభిన్న రూపాయా..!

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం..! ప్రసన్న వదనం ధ్యాయేతే సర్వ విఘ్నోప శాంతయే..! అంటూ జిల్లా వ్యాప్తంగా గణనాథుడిని ప్రజలు భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. శుక్రవారం భాద్రపద శుద్ధ చవితి రోజున అన్ని చోట్ల వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మండపాల వద్ద భక్తి పాటలు, కోలాటాలు, హరికథలు, భాగవత కాలక్షేప కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

– న్యూస్‌టుడే, వికారాబాద్



పరిగి బ్రాహ్మణవాడ శివాలయం వీధిలో మహా గణపతి




ఛతుర్ముఖ వినాయకుడు




తాండూరు పసారివార్డులో శివ లింగానికి జలాభిషేకం చేస్తున్న ఏకదంతుడు




పరిగి: టీచర్స్ కాలనీలో మేఘాలలో..



తాండూరు సబ్ రిజిస్టార్ కార్యాలయం వద్ద



చంద్రాయన్‌పల్లిలో..






పటేల్‌గార్డెన్స్‌లో ఆకట్టుకుంటున్న మండపం



తాండూరు గుమస్తా నగర్‌లో భారీ గణపతి



స్వర్ణ కారుల కాలనీలో ఆకర్శిస్తున్న హనుమంతుడిపై విల్లును ఎక్కుపెట్టిన గణనాథుడు




వికారాబాద్ సుభాషన్‌నగర్ కాలనీలో..



పోట్లీ మహారాజ్ దేవాలయం ప్రాంగణంలో



కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని



నగరేశ్వర దేవాలయం వద్ద మండపం



ఈనాడు, హైదరాబాద్

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆరాటపడటం అభిలషణీయమే. ఆ ఆరాటం పెద్దల్లో ఉన్నప్పుడే బుజ్జాయిలు ఉన్నతంగా రాణిస్తారు. చిన్నారుల్లో సృజనకు పదును పెట్టేలా ఉన్నప్పుడే అర్థం పరమార్థం. అలా కాదని తమ ఇష్టాలను పిల్లలపై బలవంతంగా రుద్దే ప్రయత్నాలు చేస్తేనే ఇబ్బందులు మొదలవుతాయి. ఆ క్రమంలో వారు ఇళ్ల నుంచి పారిపోవడమో, అంతకు మించిన అఘాయిత్యానికి పాల్పడటమో చోటు చేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో తరచూ వెలుగు చూస్తున్న ఈ తరహా ఘటనలు తల్లిదండ్రులు జాగ్రత్త పడాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

వెన్ను తట్టు... చప్పట్లు కొట్టు!



- పిల్లల ఆసక్తులను బలవంతంగా నియంత్రించొద్దు
- అభిరుచుల్ని గుర్తించి ప్రోత్సహిస్తే సత్ఫలితాలు
- సున్నితంగా చెబితే సర్దుకుపోయే అవకాశాలు


తరాలు మారుతున్నాయి. పిల్లల స్వరాలూ మారుతున్నాయి. ఒకప్పుడు తమకు ఇష్టం ఉన్నా.. లేకపోయినా తల్లిదండ్రులు చెప్పిందే వేదంగా భావించేవారు చిన్నారులు. ఫలానా చదువు చదవాలని చెబితే తిరుగుండేది కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి వేరు. ఒకప్పటిలా తమ అభిరుచులను వారిపై రుద్దాలనుకునే ప్రయత్నాలు చాలా వరకు బెడిసి కొడుతున్నాయి. తమకు ఇష్టం లేకుంటే నిర్ద్వందంగా తోసిపుచ్చేందుకు వెనకాడటం లేదు. తాము ఎంచుకున్న మార్గంలో వెళ్లేందుకే ఆసక్తి చూపుతున్నారు. ఆ మార్గం సరికాదని తల్లిదండ్రులు వారిస్తున్నా వినకుండా మొండికేస్తున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈక్రమంలో బాలల్ని సరైన మార్గంలో నడిపించే విషయంలో తల్లిదండ్రులు సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం కనిపిస్తోంది. వాస్తవానికి పిల్లల ఆసక్తిని, అభిరుచిని గుర్తించి ప్రోత్సహిస్తే సత్ఫలితాలకు అవకాశముంటుంది. ఇందుకోసం నిపుణులతో ఆప్టిట్యూడ్ టెస్ట్(అభిరుచి పరీక్ష) నిర్వహించి చిన్నారుల సామర్థ్యాలను అంచనా వేయొచ్చు. ఏ రంగంలో ముందుకెళ్తే రాణించేందుకు అవకాశముంటుందో ఆ పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చు. చాలా సందర్భాల్లో ఇది జరగకపోవడం అనర్థాలకు దారి తీస్తుంది. తాము చెప్పిన మార్గంలో వెళ్లేందుకు నిరాకరిస్తున్నారనే ఆవేశంతో తల్లిదండ్రులు.. తమ ఆసక్తికి పెద్దలు విలువ ఇవ్వడం లేదనే ఆందోళనతో పిల్లల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటోంది. కొన్నిసార్లు ఈ వైఖరి విషాదాంతమవుతోంది.

రూ.7.5 లక్షలతో అదృశ్యం

మహారాష్ట్రలోని పుణెకు చెందిన విద్యార్థినికి ఫ్యాషన్ డిజైనింగ్‌పై అమితమైన ఆసక్తి. తల్లిదండ్రులకు అది నచ్చకపోవడంతో ససేమిరా అన్నారు. మెడిసిన్ చదవాల్సిందేనని పట్టుబట్టారు. అంతే అమ్మాయి అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఇంట్లో నుంచి రూ. 7.5 లక్షలు తీసుకొని అదృశ్యమైంది. తల్లిదండ్రులు తెలిసిన అధికారి ద్వారా మహేశ్ భగవత్‌ను సంప్రదించి సహాయం కోరారు. ఆయన వివిధ రాష్ట్రాల్లో ఉన్న తన ఇంజినీరింగ్ బ్యాచ్‌మేట్లకు విషయాన్ని తెలిపి సహకారం తీసుకొన్నారు. విద్యార్థిని లోగడ చేసిన అంతర్జాల శోధనలను బట్టి అహ్మదాబాద్‌కు వెళ్లేందుకు సన్నద్ధమైనట్లు గుర్తించారు. షోలాపూర్ నుంచి అహ్మదాబాద్‌కు వెళ్లే రైళ్ల వివరాల గురించి ఆమె శోధించినట్లు తెలుసుకొని పోలీస్ బృందం షోలాపూర్ వెళ్లింది. అక్కడ లాడ్జిలో బస చేసిన ఆమెను పోలీసులు గుర్తించి తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లారు. ప్రధాని నరేంద్రమోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో అహ్మదాబాద్ పెద్ద నగరం కావడం వల్ల మహిళలకు భద్రత ఉంటుందనే భరోసాతో అక్కడికి వెళ్లి తన అదృష్టం పరీక్షించుకోవాలని నిర్ణయించుకున్నట్లు విద్యార్థిని వెల్లడించింది.

నిఘా అవసరం

ప్రస్తుత కాలంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అంతర్జాలం, ఆండ్రాయిడ్ ఫోన్ల వినియోగంపై విపరీతంగా అవగాహన పెంచుకుంటున్నారు. వాటి వల్ల చదువుతోపాటు కెరీర్ విషయంలో చాలా విషయాల్నే సంగ్రహిస్తున్నా.. పెడదారిలో పయనించేందుకూ అవి దోహదం చేస్తున్నాయి. తాజాగా 'బ్లూవేల్' భూతం వణికిస్తున్న నేపథ్యంలో పిల్లల కదలికలపై నిఘా విస్తృతంగా ఉంచాల్సిన అవసరమేర్పడింది. విజ్ఞానాన్ని పెంచుకోవడంలో అంతర్జాలాన్ని వినియోగించుకోవడం తప్పనిసరే అయినా అది పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. అందుకే పిల్లలు అంతర్జాలంలో ఏఏ అంశాలను శోధిస్తున్నారని ఓ కంట కనిపెట్టడం అవశ్యంగా మారింది.



ఆశయం పైలట్ .. ఐఐటీ శిక్షణ

మహారాష్ట్ర ఉస్మానాబాద్‌కు చెందిన విద్యార్థిని ఒకరు ఇంటర్‌తోపాటు ఐఐటీ శిక్షణ కోసం గతంలో నగరానికి వచ్చింది. దీపావళి సెలవుల సమయంలో ఆమె ఇంటికి వెళ్లలేదు. ఆందోళనకు గురైన తల్లిదండ్రులు తమకు గతంలో పరిచయమున్న రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్‌ను సంప్రదించారు. ఆయన సూచన మేరకు నల్లకుంట ఠాణాలో అదృశ్యం కేసు నమోదైంది. పోలీసుల దర్యాప్తులో విద్యార్థినికి ఐఐటీ శిక్షణ తీసుకోవడం ఇష్టం లేకున్నా తల్లిదండ్రుల బలవంతంపై నగరానికి వచ్చినట్లు తేలింది. ఆమెకు పైలట్ కావాలనే కోరిక అమితంగా ఉన్నట్లు గుర్తించారు. ఆమె అదృశ్యమైన రెండు రోజుల తర్వాత బెంగళూరులోని ఓ ఏటీఎం నుంచి డబ్బు డ్రా చేసినట్లు వెల్లడైంది. పోలీస్ బృందం అక్కడికెళ్లి సీసీ ఫుటేజీలను పరిశీలించినా ఫలితం లేకపోయింది. మైసూరులో పైలట్ శిక్షణ కేంద్రం ఉండటంతో అక్కడా ఆరా తీసినా ప్రయోజనం కనిపించలేదు. నాలుగు నెలల వరకు ఆమె ఆచూకీపై ఉత్కంఠ కొనసాగింది. అనంతరం ఆమె ఫేస్‌బుక్ ఖాతాను తిరిగి తెరవడంతో కొన్ని ఆధారాలు లభించాయి. ఆదిశగా దర్యాప్తు కొనసాగించి గోవాలోని ఓ మారుమూల హోటల్‌లో పని చేస్తున్న ఆమె ఆచూకీ కనుగొన్నారు. పైలట్ శిక్షణ కోసం చేతిలో డబ్బుల్లేక పోవడంతో పూట గడిచేందుకు అక్కడ పని చేస్తున్నట్లు తేలింది.

ఆ పద్ధతి కీలకం

తల్లిదండ్రులు తమ పిల్లల బాగునే కాంక్షిస్తారు. బిడ్డలు నలుగురిలో గుర్తింపు తెచ్చుకుంటే పొంగిపోతారు. ఆ క్రమంలో ఆసక్తిని, అభిరుచిని గౌరవించే విషయానికొచ్చేసరికే తేడాలొస్తున్నాయి. తాము సూచించిన కోర్సుల్లోనే చేరాలంటూ పెద్దలు హుకుం జారీ చేస్తున్నారు. ఒత్తిడి తట్టుకోలేక బాలలు ఇల్లు వదిలి పారిపోవడమో.. లేదంటే ఏకంగా ప్రాణాలనే తీసుకుంటున్నారు. అప్పటికి గానీ తమ ఆశల దీపం ఆరిపోయిందని పెద్దలు గ్రహించలేకపోతున్నారు. గతంలో తాము పడ్డ కష్టాలు బిడ్డలు పడకూడదనే ఉద్దేశంతో ఉన్నత చదువులు చెప్పించాలనుకోడంలో తప్పు లేకపోయినా.. ఆసక్తిని గుర్తించడంలో మాత్రం తప్పటడుగులే పడుతున్నాయని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. పిల్లల అభిరుచులు చాలా సందర్భాల్లో సరైనవి కాకపోవచ్చు. ఏదో అంశంపై ఆసక్తిని పెంచుకొని సరైన దారిని ఎంచుకోవడంలో పొరపడి ఉండొచ్చు. అలాంటపుడే పెద్దలు జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎంచుకోబోయే దారి సరైనది కాదని సున్నితంగా వారికి అర్థమయ్యేలా చెప్పగలగాలి. తాము సూచించిన దారిలో భవిష్యత్తు ఎంత ఉజ్వలంగా ఉంటుందో చాటాలి. నిపుణులతో కౌన్సెలింగ్ చేయించాలి. అలా చేస్తే అధిక శాతం పిల్లలు తప్పకుండా మారే అవకాశముంటుంది. మొండిగా పిల్లల ఆసక్తిని తుంచివేసే ప్రయత్నం చేస్తే దుష్పరిణామాలు పొంచి ఉంటాయి. తాజాగా కుషాయిగూడకు చెందిన సాయిసుజన్ తన క్రికెట్ ఆసక్తిని అంగీకరించరేమో అనే అనుమానంతో ముంబయికి పారిపోయాడు. రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించడంతో 70 రోజుల తర్వాత అతడి ఆచూకీ కనిపెట్టగలిగారు.



సామర్థ్య పరీక్షతో భవిత ఉజ్వలం

- మహేశ్ భగవత్, రాచకొండ కమిషనర్

ఇటీవలికాలంలో వెలుగుచూస్తున్న పలు ఘటనలు తల్లిదండ్రులు, పిల్లల మధ్య అంతరాల్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల ఆసక్తిని, అభిరుచిని గుర్తించి ప్రోత్సహించడమే కీలకం. ప్రొఫెషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ చేయించడం వల్ల అది సాధ్యమవుతుంది. అలా చేయడమే ఉభయకుశలోపరిగా ఉంటుంది.

నిలోచలేక నీరసం

నిమ్స్‌లో సుదీర్ఘ నిరీక్షణ

ఈనాడు, హైదరాబాద్

నిమ్స్‌లో ప్రవేశపెట్టిన కొత్త సాఫ్ట్‌వేర్ రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. వివిధ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చిన వారు గంటల తరబడి వరుసల్లో నిల్చుని తమ వంతు కోసం నిరీక్షించారు. వృద్ధుల అవస్థలు అన్నీఇన్నీ కావు. సాధారణ రోజుల్లో ఉదయం 8 గంటలకు ఓపీ ప్రారంభమై 12.30 గంటలకు అంతా ఖాళీ అయిపోతుంది. రోగులు తిరుగుముఖం పడుతుంటారు. బుధవారం మాత్రం ఆసుపత్రిలో ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం మూడు గంటలు దాటినా ఓపీల్లోనే రోగులు వేచిఉండాల్సి వచ్చింది. రద్దీకి అనుగుణంగా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయడంలో అధికారుల లోపం స్పష్టంగా కనిపించింది. ధర్మాసుపత్రి దగ్గరా ఇలా ఉండదని కొందరు అసహనానికి గురవడం కనిపించింది.

నిమ్స్‌లో సేవలను పూర్తిగా ఆన్‌లైన్ చేసేందుకు కసరత్తు సాగుతోంది. సిడాక్ సంస్థ ఈ కొత్త సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చింది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ఆన్‌లైన్ సేవలు ప్రవేశపెట్టారు. అమలుకు పకడ్బందీ ప్రణాళిక లేకపోవడంతో రోగులు తీవ్ర అగచాట్లు పడ్డారు. సాధారణ రోజుల్లో వేయి పైగా అవుట్ పేషెంట్లు వస్తుంటారు. సోమ, మంగళ, బుధవారాల్లో అదనంగా 300-500 వరకు ఈ సంఖ్య పెరుగుతుంది. పైగా ఆయా రోజుల్లో కొన్ని సూపర్‌స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉండటం రద్దీకి ఒక కారణం. వెల్లువలా రోగులు రావడంతో ఓపీ కౌంటర్లు అన్నీ గంట వ్యవధిలోనే కిక్కిరిసిపోయాయి. గతంలో నిర్ణీత రుసుం, పేరు, సంబంధిత విభాగం పేరు చెబితే చాలు వెంటనే ఓపీ కార్డు మంజూరు అయ్యేది. కొత్త సాఫ్ట్‌వేర్ నేపథ్యంలో రోగుల సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరం తలెత్తింది. ఒక్కో రోగికి 7-10 నిమిషాల సమయం పట్టడంతో వెనుక వచ్చే రోగుల తాకిడి అంతకంతకూ పెరిగిపోయింది.

అందుబాటులో సమాచారం...

- కొత్త సాఫ్ట్‌వేర్ ప్రవేశపెట్టడంతో రోగుల వివరాలన్నీ ఇక నుంచి కంప్యూటర్‌లో నిక్షిప్తమవుతాయి. పేరు, ఊరు ఇతరత్రా సమాచారం అందుబాటులో ఉంటుంది. మున్ముందు ఆధార్‌కార్డు నంబరునూ పొందుపరుస్తారు.
- రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవల రికార్డులు అన్నీ ఆన్‌లైన్‌లో లభ్యమవడం వల్ల భవిష్యత్తులో మళ్లీ ఆసుపత్రికి వచ్చినప్పుడు రోగి పాత చరిత్ర మొత్తం వైద్యుల ముందు ఉంటుంది.
- ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న వెంటనే ప్రతి రోగికి సీఆర్ నంబరు కేటాయిస్తారు. పదేళ్ల తర్వాత మళ్లీ వచ్చినా సరే ఈ నంబరు కంప్యూటర్‌లో నమోదు చేస్తే చాలు... గతంలో అక్కడ పొందిన చికిత్స వివరాలన్నీ కంప్యూటర్ తెరపై ప్రత్యక్షమవుతాయి.
- ప్రతి రోగి సెల్‌ఫోన్ నంబరునూ నమోదు చేస్తున్నారు. భవిష్యత్తులో వారికి అవసరమైన చికిత్సలు, ఔషధాలు గురించి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారం ఇచ్చేందుకు వీలు కలుగుతుంది.


బల్దియా కార్యాలయ ఆవరణలో జలపాతం

పచ్చదనం, ఆపక్కనే చల్లటి నీటి తుంపర్లు చల్లే జలపాతాలు, ఫౌంటెయిన్లు.. ఇవి పర్యాటకులను ఆకట్టుకుని, నగర అందాన్ని పెంచేందుకు బల్దియా సృష్టించిన అందాలు. నిర్వహణ లోపంతో అందం పంచకుండా అధ్వానంగా మారాయి. అంతర్జాతీయ, జాతీయ స్థాయి కార్యక్రమాలప్పుడు తప్పించి వీటిని పూర్తిగా విస్మరిస్తున్నారు. ఒకప్పుడు దేశంలోనే అత్యధిక కొలనులు, ఉద్యానాలతో అగ్రస్థానంలో ఉన్న భాగ్యనగరమేనా అని సందర్శకులు పోయేలా కృత్రిమ జలపాతాలు చెత్తకుప్పలుగా మారాయి. అప్పుడెప్పుడో జీవవైవిధ్య సదస్సుకు చేపట్టిన మరమ్మతులే తప్ప ఫౌంటెయిన్ల కోసం తీసుకున్న చర్యలు ఏవీ లేవు.

ఆకర్షణ కల్ల.. అస్తవ్యస్తమే నిలువెల్లా!

జలపాతాలను పట్టించుకోని బల్దియా ● చెత్తకుప్పలుగా దర్శనమిస్తున్న అందమైన స్థలాలు

హైదరాబాద్, న్యూస్‌టుడే

లిబర్టీ, ట్యాంక్‌బండ్, చార్మినార్, బల్దియా ప్రధాన కార్యాలయం, ఖైరతాబాద్, మాసబ్‌ట్యాంక్... ఇలా అన్ని చోట్లా చెత్తకుప్పల్లా దర్శనమిస్తున్నాయి. ఒకనాడు నగరానికి జాతీయ స్థాయిలో 'క్లీన్ అండ్ గ్రీన్' పురస్కారాలు రావడానికి ఇవి కూడా కారణమయ్యాయన్న విషయాన్ని బల్దియా మరచిపోవడం విచారకరం. గ్రేటర్ పరిధిలో దాదాపుగా 80 వరకు ఫౌంటెయిన్లు, జలపాతాలు ఉన్నాయి. వాటిలో 70 వరకు పనిచేయడం లేదు. నీటిని పంపింగ్ చేసే మోటార్లు ఎప్పుడో పాడయ్యాయి. బల్దియా ప్రధాన కార్యాలయానికి ఆనుకునే ఉన్న జలపాతాన్నే పట్టించుకోవడం లేదు. నాలుగేళ్ల క్రితం మాసబ్‌ట్యాంక్ వద్ద కొత్తగా నిర్మించిన


ట్యాంక్‌బండ్ మీద నీరు లేక బోసిపోయిన ఓ జలపాతం

ఫౌంటెయిన్‌ను ప్రారంభించిన నాటి జి. హెచ్. ఎం. సి. కమిషనర్ కృష్ణబాబు, నగరంలో 75 కొత్తవాటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. టెండర్లను ఆహ్వానించక ముందే అటకెక్కించారు.

తప్పించుకునే ధోరణి... జీవవైవిధ్యం, ఇంజినీరింగ్ విభాగాల మధ్య నిర్వహణ విషయంలో స్పష్టత కొరవడడంతో సమస్య తలెత్తుతోంది. ఈ వివాదాన్ని పరిష్కరించాల్సిన ఉన్నతాధికారులూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. మోటార్లను బిగించడం, ప్రహరీలను కట్టడం వంటి పనులు ఇంజినీరింగ్ విభాగంతో ముడిపెట్టడంతోనే సమన్వయం ఉండటం లేదు. ఇంజినీరింగ్ విభాగమే బాధ్యతలు చేపడితే బాగుంటుందని జీవవైవిధ్య విభాగం భావిస్తోంది. కాని ఉన్న పనులతోనే సతమతమవుతున్నామని ఇంజినీరింగ్ విభాగం అధికారులు స్పష్టం చేస్తున్నారు. రూ.5వేలు ఖర్చు చేస్తే కొత్తరూపు వచ్చే ఫౌంటెయిన్లను నెలలు, ఏళ్ల తరబడి వదిలేయడంతో మరమ్మతుల అంచనా వ్యయం లక్షలకు చేరుతోంది. సమన్వయ లోపం వల్ల సుమారు 70 ఫౌంటెయిన్లు, 5 జలపాతాలు నిర్వహణ లేక అందవిహీనంగా మారాయి. పైగా దోమలను సృష్టించే ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి.

వీటి సంగతి సరేసరి... ప్రధాన రహదారులకు సమీపంలో నిర్మించిన జలపాతాల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం, ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం మధ్యలో ఉన్న జలపాతానికి మోటారును సరిచేయాల్సి ఉంది. ట్యాంక్‌బండ్ చివరలోనిర్మించిన జలపాతం పరిస్థితి అలాగే ఉంది. వీటికి మరమ్మతు చేయించేందుకు రూ.50 వేల నుంచి లక్ష వరకు ఖర్చు చేస్తే ట్యాంక్‌బండ్ పరిసరాల అందం మరింత ద్విగుణీకృతమయ్యే ఆస్కారముంది. నిధులు ఉన్నా, మానవ వనరుల సమస్య కారణంగా నిర్వహణ తమకు కష్టసాధ్యమవుతోందని జీవవైవిధ్య విభాగం అధికారి ఒకరు చెప్పారు. ఇంజినీరింగ్ శాఖలో ఆ సమస్య లేదు కనుక నిర్వహణ బాధ్యతలను చేపడితేనే అర్థవంతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.


ఇందిరాపార్కు ప్రవేశం వద్ద పనిచేయని ఫౌంటెయిన్

ప్రైవేటుకు ఇస్తే బల్దియాకు అవమానమే!

ఇటీవల కాలంగా ప్రైవేటురంగానికి పెద్దపీట వేస్తున్న బల్దియా, ఫౌంటెయిన్ల బాధ్యతలను వదిలించుకుంటుందేమోనని అనుమానాలు కలుగుతున్నాయి. ఉద్యానాలు, చిన్నపాటి పార్కుల్లో పచ్చదనాన్ని పెంచేందుకు జీహెచ్ఎంసీ ప్రైవేటు రంగాన్ని ఆశ్రయిస్తోంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) పేరుతో పలు పార్కులను అప్పగిస్తోంది. ఫౌంటెయిన్లు, జలపాతాలనూ అలానే కట్టబెట్టుతారనే ప్రచారం ఉంది. దశ మారే అవకాశాలు ఉన్నా, మానవ వనరులు, యంత్రాంగం సంవృద్ధిగా ఉన్న బల్దియాకు ఇది అవమానమే. పైగా ప్రకటనలు సమకూర్చుకోవడానికి అవకాశం కల్పిస్తారు గనుక, జలపాతాల వల్ల కలిగే కనువిందు కోల్పోయే ఆస్కారముంది.

మ్యూజికల్ ఫౌంటెయిన్‌దీ అదే దారి...

ఇందిరాపార్కులో సందర్శకులను ఆకట్టుకునేది మ్యూజికల్ ఫౌంటెయిన్. రెండేళ్లకు పైగా ఇది పనిచేయడం లేదు. పంపింగ్ చేసే యంత్రాలు మొదలుకొని పైపులూ పాడయ్యాయి. ఈ ఒక్క యూనిట్‌ను మరమ్మతు చేయడానికి కనీసం రూ.1 లక్ష ఖర్చవుతుందని అంచనా. ఈ మొత్తాన్ని వెచ్చిస్తే, తిరిగి ఇందిరాపార్కు కళకళలాడే వీలుంది. పార్కు ప్రవేశంలోనే ఉన్న మరో ఫౌంటెయిన్ కూడా పనిచేయడం లేదు. దీనికి రూ.20-25 వేలు వెచ్చించాల్సి ఉంది.





కొత్త ఓటరు దరఖాస్తుదారా... లేదంటే మరో ప్రాంతానికి మారిపోయారా... అడ్రస్‌ప్రూఫ్ కోసం ప్రస్తుతం ఓటరుకార్డు తప్పనిసరయ్యిందా... మీ అవసరమేదైనా.. ఇప్పట్లో ఓటరుకార్డు పొందడం మాత్రం సాధ్యం కాదు... దీన్ని అధికారవర్గాలే స్పష్టం చేస్తున్నాయి. ఆన్‌లైన్‌లో లేదా సాధారణంగా ఓటరు దరాఖాస్తులు అందిస్తే కొద్దిరోజులకి ఓటరు కార్డు మన చేతికి అందడం తెలిసిందే. ప్రస్తుతం తొందరగా ఓటరుకార్డు చేతికి అందే పరిస్థితి లేదు. అసలు ఎప్పటికి అవి అందుతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. దీంతో చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఓటరు కార్డు కావాలా.. కొన్ని నెలలు ఆగాల్సిందే!

● నిలిచిపోయిన సేవలు...

● ఓటరు సమగ్ర సర్వే సందర్భంగా సైట్ నిలిపివేసిన అధికారులు

● లక్షలాది మందికి ఇబ్బందికర పరిస్థితి

హైదరాబాద్, న్యూస్‌టుడే

ప్రధానంగా ఓటరుకార్డుని ఇంటి అడ్రస్, ఐడెంటీ ప్రూఫ్ తదితరాలుగా అడగడం సర్వసాధారణమైంది. దీంతో ఎక్కువ మంది ఈ కార్డు కోసం వెంపర్లాడుతున్న పరిస్థితి ఉంది. దాదాపు నెలకిందట అధికారులు ఓటరు కార్డు పొందడానికి అవకాశం లేకుండా సైట్ నిలిపివేశారు. దీంతో ఎప్పటికి ఓటరుకార్డులు పొందడానికి అవకాశం ఉంటుందో అంతుబట్టడం లేదు. ప్రధానంగా అర్బన్ నియోజకవర్గాల్లో ఓటర్ ఇన్‌టెన్సివ్ సర్వే జరుగుతోంది. ప్రధానంగా పట్టణ ఓటర్లకి సంబంధించి పెద్దఎత్తున నకిలీ ఓటర్లు ఉంటున్నారు. పట్టణాల్లో కొన్నాళ్లు ఒక ప్రాంతంలో నివాసముంటున్న వారు.. మరో ప్రాంతంలోని అద్దె ఇళ్లకు మారుతున్నారు. మళ్లీ దరఖాస్తు చేసుకొని కొత్త ఓటరుకార్డులు తీసుకుంటున్నారు. ఇలా ఒకే ఇంటి నెంబరుపై లెక్కకి మిక్కిలి ఓటర్లు నమోదైన పరిస్థితి ఉంటుంది. తాత్కాలికంగా గుడిసెలు వేసుకొని ఉంటున్న వారిని పార్టీలవారు పెద్దయెత్తున ఓటర్లజాబితాలో చేర్పించడం.. తరువాత వారి పనులు ముగించుకొని వెళ్లిపోవడంతో ఆయా పేర్లు ఓటర్ల జాబితాలో పేరుకుపోయి ఉంటున్నాయి. జాబితా సవరణ అనేకమార్లు జరిగినా సక్రమంగా దర్యాప్తు జరక్క, సమగ్రంగా తొలగింపు లేక ప్రాంతంలో లేని వారి ఓట్లు అలాగే ఉండిపోతున్నాయి. మృతుల పేర్లదీ ఇదే పరిస్థితి. వీటన్నింటినీ అధిగమించడానికి ఎన్నికల సంఘం నడుంబిగించింది. ఓటరు జాబితా సమగ్ర సర్వే(ఇన్‌టెన్సివ్ రివిజన్)కు శ్రీకారం చుట్టారు. ప్రైవేటు ఏజన్సీల తరపున అదనంగా సిబ్బందిని నియమించడం, వారికి ట్యాబ్‌లు ఇచ్చి అప్పటికప్పుడు వివరాలు సేకరించడం, వాటిని అందులోనే నమోదుచేయడంతో ప్రక్రియ మొదలు పెట్టారు.

మూగబోయిన సైట్

ఓటరు జాబితా సమగ్ర సర్వే జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం కొత్త ఓటరు కార్డు పొందడానికి అవకాశం లేకుండా అధికారులు దాదాపు నెలకిందటే సైట్‌ని నిలిపివేశారు. ప్రస్తుతం ఇందులో ప్రజానీకం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశముంది. సంబంధిత అధికారులు, సిబ్బంది ఆ సైట్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దర్యాప్తు చేసి ఓటుహక్కు ఇవ్వడానికి అవకాశం లేదు. జనం పంపిన దరఖాస్తులు ఏవీ అధికారులకు డిస్‌ప్లే కావు. దీంతో ఆ దరఖాస్తులు అలా పెండింగ్‌లో ఉండిపోతాయి. తిరిగి ఉన్నతాధికారులు ఆదేశిస్తేనే సైట్ ఓపెన్‌అయ్యే అవకాశముంది. ఓటరు జాబితా సమగ్ర సర్వే పూర్తయి అక్టోబరుకల్లా ప్రక్షాళన జరిగిన ఓటరు జాబితా(ఫైన్ పబ్లికేషన్) విడుదల చేయాల్సిఉంది. సిబ్బంది సరిపోను అందుబాటులో లేకపోవడం, సాంకేతిక సమస్యలతో ఈ ప్రక్రియలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. అక్టోబరుకల్లా ఏ నియోజకవర్గంలోనైనా పూర్తవుతుందా.. అంటే సందేహాస్పదంగానే ఉంది.

ఇన్ని నెలలైతే చాలా కష్టం..

ఇప్పటికే సైట్ పనిచేయక నెల రోజులైంది. మరిన్ని నెలలు ఎదురుచూడాలంటే ప్రజలకు ఇబ్బందులు తీవ్రమయ్యే పరిస్థితి ఉందని అధికారులే ఒప్పుకొంటున్నారు. ఇప్పటికే చాలా మంది తమ కార్డులు ఎప్పుడు చేతికివస్తాయని కార్యాలయాలకి వచ్చి వెళుతున్నారని అంటున్నారు. వాస్తవానికి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేవారికి. . కార్డులు తీసుకోవాలని భావించేవారికి సైట్ తెరిచిఉంచినా సమస్య ఉండదని చెబుతున్నారు. ఎటూ రివిజన్ జరుగుతుంది కాబట్టి కొత్తఓటర్ల దర్యాప్తు పనికూడా జరుగుతుంది.. అర్హులు స్థానికంగా ఉంటున్నారని తేలితే ఓటరు కార్డులు జారీ చేయడంలో తప్పేమీలేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. అనవసరంగా ఎక్కువ మంది ఓటరుకార్డుల కోసం ఎదురుచూసేలా చేయాల్సిన అవసరం లేదంటున్నారు.

వెసలుబాటుతో మార్పు ఇక సులువే

ఉదాహరణకి వరంగల్‌లో ఉంటున్న కుటుంబం నగరానికి వచ్చి నివాసం ఏర్పాటుచేసుకున్నారని అనుకుంటే.. వారు వరంగల్‌లో ఉన్న కార్డుల వివరాలు తెలిపితే చాలు సమగ్ర ఓటరు సర్వేలో భాగంగా స్థానిక నివాసముంటున్న అడ్రస్‌కి మార్పించుకునే వెసులుబాటు ఉంది. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదు. ఇలా తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ నివాసమున్న వారైనా వారు ఉంటున్న ప్రాంతానికి బదిలీ చేసుకోవచ్చు. కొత్తగా తీసుకొచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో ఇది సాధ్యమౌతుందని అధికారులు పేర్కొన్నారు. దీంతో అక్కడ ఓట్లు రద్దయి స్థానికంగా ఓట్లు అమల్లోకి వస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని ప్రజానీకం వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఎలాంటి దరఖాస్తు లేకుండా.. పాతకార్డుల వివరాలు చెప్పి కొత్త కార్డులు పొందడానికి అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో కొత్త కార్డుల ఆమోదానికి సైట్‌ని ఓపెన్ చేస్తే లక్షలాది మంది ప్రజానీకం లబ్ధిపొందుతారని అంచనాలు వేస్తున్నారు.

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

ప్రతిభ

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటినీ తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహా) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంద్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగసంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమామహేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు **మార్కులు: 60**

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంద్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్షశాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.


A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Q&A Award, Reward మధ్య తేడా..?

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేకపోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!



✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందింది దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!







విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్

జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.

✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలొకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Qualification = యోగ్యత
● సమూనా = మాదిరి

మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

నవ్వుల జల్లులు!



టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH
2. FOREHEAD
3. WORM

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్, పొన్కల్

ఎందుకు? ఏమిటి? ఎలా?


జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

అక్షరాలా బొమ్మ



జవాబులు: **చిలిపి ప్రశ్న:** [illegible] **అవే పదాలు:** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

ఎస్‌ఎస్‌ఏ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: ఎస్‌ఎస్‌ఏ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో ఎస్‌ఎస్‌ఏ ఒప్పంద ఉద్యోగుల ఐకాస జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒప్పంద ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎంఐఎస్‌లకు, సీఆర్‌పీఓలకు ఫోన్ బిల్లు టీఏ, డీఏ ఇవ్వాలని కోరారు. సీఆర్‌పీలు స్కూల్ కాంప్లెక్స్‌లోనే ఉండాలని, మండల వనరుల కేంద్రాల్లో ఉంటున్నారని, జాబ్‌ఛార్ట్ ప్రకారం పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఏ ఒప్పంద ఉద్యోగుల ఐకాస రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రవికుమార్, టీఎస్‌యూటీఎఫ్, టీయూటీఎఫ్, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, విఠల్, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పహారాలో కొడంగల్ పట్టణం

కొడంగల్, న్యూస్‌టుడే: వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు. పట్టణంలో సీఐ శంకర్, ఎస్సై దాస్రుల ఆధ్వర్యంలో పోలీసుల పహారా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలోని ప్రతి వినాయకుడి మండపం వద్ద పోలీసుల నిఘా పెంచడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ కూడలిలో, వినాయక కూడలిలో ప్రత్యేక బృందాలు తిరుగుతూ నిఘా పెట్టాయన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకుంటున్నామన్నారు.


బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈషు).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్స్ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం**, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న గణపతి సిద్ధా దేవాలయం, ఓమాహా, అమెరికా, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి**, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం**, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి**, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, **మధ్యాహ్నం:** 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, **సాయంత్రం:** 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

మా — ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

HBO — ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **మధ్యాహ్నం:**01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, **రాత్రి:** 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

స్టార్ మూవీస్ — ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB — ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

జీ సినిమా — ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

- ★ విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.
- ★ నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.
- ★ తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడిదోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.
- ★ ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు
- ★ మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.
- ★ దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్‌ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.



- ★ ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు

ఆరుతడి వరి సాగులో అవరోధాలు

- ★ విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి
- ★ ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది
- ★ మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80-100 మి.లీ. బిస్‌పైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు
- ★ చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి ఆర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

- ★ ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.
- ★ ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.
- ★ భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమిపై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.
- ★ కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.
- ★ కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు. పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.
- ★ ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్